REGD NO. H 18

విడిప్రతి 0-25 పై.

22-3-68 శుక్రవారం

ఫోన్: 335 స్థాపితం: 1958

వొమ్మిన సుబ్రహ్మణ్యం
అండ్ సన్సు

డీలర్లు: బరకా, హార్డువేరు, రంగులు, అన్నిరకములు టూల్సు, కాటరీ వేరు, తూకములు, కొలతలు. మేము అన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్లకు కావలసిన సరుకులు, వెంటనే సప్లయిచేయగలము. "AVERY" ప్లాటుఫారం కాటాలు రెడీగాయున్నవి.

జయభేరి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 12

నెల్లూరు శ్రీ లీలామహల్లో
23-3-68 శనివారంనుండి

Murderers Row

డీకామార్టిన అండ్ అడ్‌మార్గరెట్ నటించిన గొప్ప గూఢచారిచిత్రం.

క్రొత్త ఆంధ్ర గవర్నరు

పొత్తంతానుపిళ్ళగారి స్థానంలో ఆంధ్రగవర్నరుగా శ్రీ కందూబాయ్ దేశాయ్ నియమింపబడినారు. శ్రీ దేశాయ్ కేంద్ర, రాష్ట్ర మంత్రిగా అనుభవశాలి. కార్మికరంగంలో పనిజేసిన కాంగ్రెస్ నాయకుడు.

పరిశ్రమలమంత్రి
శ్రీ గురుమూర్తి

కార్మికమంత్రి
శ్రీ లక్ష్మణ్‌బాపూజీ

అటవీశాఖామాత్యులు
శ్రీ చెంచురామానాయుడు

మంత్రులపై శాసనసభలో దండయాత్ర!

ముఖ్యమంత్రినుండి పరిశ్రమలమంత్రి గురుమూర్తిగారికి లభించిన మద్దతు కార్మికమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీకి లభ్యంకాలేదు!

శాసనసభ చర్చలు చప్పచప్పగా వుంటున్నాయి; ఎలాంటి మిర్చి మసాలా లేకుండానే సమావేశంకూడా కావచ్చునని ఎవరూ హతాశులుకాకుండా వుండాలనేమో మంత్రులపై ఆరోపణలు ప్రారంభించారు కొందరు శాసనసభ్యులు.

ఇలా చేసినవారిలో ప్రతిపక్షాల వారే కాక ప్రభుత్వపక్షం సభ్యులుకూడా లేకపోలేదు. ప్రారంభం వీరితోనే జరిగిందేమో. ప్రగడ కోటయ్యగారి కాలికిడినుండి తప్పించుకున్న పరిశ్రమల మంత్రి ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ లో ఎవరూ లేరు. పిడెగుడి సంవత్సరాల క్రితం, కోటయ్యగారు అప్పటి పరిశ్రమల మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీపై దండెత్తి, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం విషయంలోను, మడి పట్టు రంగులు వగైరాల వంపిణీ విషయంలోను విచారణ జరిపించేటప్పుడు, అక్రమాలు అవినీతి వగైరా జరిగాయని ఆయన ఆరోపించారు. ఇప్పుడు దాదాపు అలాంటి ఆరోపణలనే గురుమూర్తిగారి పైనా చేశారు. ఎంతైనా వ్యవహారజ్ఞానం కలవారు గురుమూర్తిగారు. ఈ మడి సిల్కు వంపిణీ పేచీలతో కూడినదని ముందుగానే గమనించారేమో, ఆ వనేదో న్యాయంగా చూసుకోమని ముఖ్యమంత్రికే వదిలేశారు. శాసనసభలో కోటయ్యగారీ విషయాన్నంతా కదిలించేసరికి, ముఖ్యమంత్రి లేచి, ఇదంతా తనే స్వయంగా చూసి ఉత్తర్వులిచ్చామనీ ఇందులో అక్రమమేమీ జరగలేదనీ శాసనసభలో చెప్పేశారు.

కాని ఇలా ముఖ్యమంత్రి మద్దతు-ఇప్పుడు కార్మిక, జననంబంధ శాఖలకు మంత్రిగావున్న లక్ష్మణ్ బాపూజీకి లభ్యంకాలేదు. ఈయనపై ప్రతిపక్షాలనుంది తరిమెల నాగిరెడ్డి లాంటి వారేకాక కాంగ్రెస్ సభ్యులు జి. నంజీవరెడ్డి వగైరాలు కూడా విరుచుకుపడ్డారు.

కార్మిక సంఘాల్లో ముఖ్యంగా వ్యతి

మా హైదరాబాదు విలేఖరి

పక్షాలు, తమ వర్గానికి వ్యతిరేకంగా వున్న వారిక్రింద పనిచేస్తున్నవాటికి వ్యతిరేకంగా పోటీ సంఘాలు పెట్టించడం, వాటి రిజిస్ట్రేషను, రికగ్నిషన్లు రద్దు చేయించడం, తమ కిష్టమైన వారిని, ప్రభుత్వ చలుకుబడి కంతా వుపయోగింది, ప్రజాస్వామిక పద్ధతులకు భిన్నంగా కార్మిక సంఘాల్లో నాయకులుగా ప్రతిష్ఠించడం మొదలైనవి బాపూజీపై చేయబడిన అరోపణలు. వీటికాయన ఇచ్చిన సమాధానం సభలో ఎవరికీ సంతృప్తి కలిగిందనట్టులేదు. ఎందుచేతనోకాని కార్మికశాఖ మార్చి ది జరుగుతుందని లాబీల్లో వుకారు బయల్దేరింది.

రెండేళ్ల క్రితం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంలో దీలికలు వచ్చి, సమైక్య అసమైక్య వర్గాలేర్పడిన రోజుల్లో, అప్పటి కార్మికమంత్రి, ముఖ్యమంత్రికి తెలిసో తెలియకో, రాష్ట్ర కా. జా. ప్రే. యూ. కా. నాయకత్వానికివ్యతిరేకంగా ధ్వజమెత్తారు. శ్రీయుతులు బి.అంజయ్య, జి.వెంకటస్వామి ప్రభృతులతో పోటీ సంఘాన్ని పెట్టారు. నారాయణగూడా కా.జా.ప్రే.యూ.కా. కార్యాలయంనుంది రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడైన జి. నంజీవరెడ్డిని అతని అనుయాయులను వెళ్ళకొట్టించారు.

ఒక రకంగా బాపూజీ ఈ విధానాన్నే కొనసాగించారు. పెద్ద పెద్ద కార్మిక సంఘాల్లో నంజీవరెడ్డికి వ్యతిరేకంగా తమ పలుకుబడి నువయోగించారు. వెంకటస్వామిని ప్రతిష్ఠించారు. వకీల్ సుల్తాన్ బొబాకో కంపెనీలో యజమానులే ఇలాంటి చర్యకు పత్తాను ఇచ్చారు. కాని ఇండియన్ టెబొనేటర్సులో పరిస్థితి ఎదురు తిరిగింది. వాళ్ళు, కార్మిక మంత్రి రిజిస్టర్డు యూనియన్‌కు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానం మూలంగా, తమ పరిశ్రమలో వుత్పత్తి దెబ్బతింటున్నదని అరోపిస్తూ ముఖ్యమంత్రికి పిరు పిర్యాదు చేశారు. మొత్తంమీద కార్మిక విధానం అటు యజమానులకు కాని ఇటు కార్మిక నాయకులకు కాని సంతృప్తికరంగా లేదు. ఒకవేపు ప్రభుత్వం కొత్త పరిశ్రమల నాహ్వానించడానికి ఆకర్షించడానికి నానా యాతనలు పడుతున్న ఈ రోజుల్లో మన కార్మిక విధానం హానికరమైనదనే పేరు యజమానుల్లో, పెట్టుబడిదారుల్లో రాకుండా చూసుకోవడం అవసరం.

ఇది యిలా వుండగా, జి. నంజీవరెడ్డి, జి. వెంకటస్వామిగార్ల అధ్యక్షంలోనున్న రెండు కా. జా. జా. ప్రే. యూ. కాం. రాష్ట్ర శాఖలు వేర్వేరుగా సమావేశమై, పిపెలు మానంలో వార్షిక సమావేశం జరిపించాలని నిర్ణయించాయి. ఇద్దరుకూడా బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంపట్ల తమ విశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానించారు. నంజీవరెడ్డి వర్గంవారే ఐనలు ఐ. ఎన్. టి. యు. సి. అని, సిటీ సివిల్‌కోర్టు జడ్జి కూడా తీర్పునిచ్చారు. తమ సమావేశాన్ని ప్రారంభించమని ముఖ్యమంత్రి నాహ్వానించారు. మరి ఆయనేం చేస్తారో చూడవలసివుంది.

—కొరవ 5 వ పేజీలో

పెండ్లికార్యములకు
పేరుప్రఖ్యాతి బడసినది

★★★★★★

మేలైన రకములు - బంపైన డిజైన్లు - శుభకార్యములందు శోభనుగూర్చగల వస్త్రములన్నియు కలవు.

దయచేసి విచ్చేయండి.

రాయవరపు శంకరయ్య & సన్సు

(Cloth Merchants)

ట్రంకురోడ్డు — నెల్లూరు

(ఫోన్ : : 138.)

GROWING TO GROW · SERVING TO SERVE · CANARA BANK LTD. 1906

తమ సేవ-సౌకర్యాలకోసం

మొట్టమొదటిసారిగా మా బ్రాంచి

నెల్లూరు

192, బృందావనంలో

25-3-68 తేది ప్రారంభమవుతున్నది.

సేవకోసం అభివృద్ధి అవుతూ,
అభివృద్ధికోసం అంకితమైవుంది.

★ రూ. 141 కోట్లు దాటిన నిధుల మొత్తముతో
★ వ్యవస్థవ్యాప్తమైన అనుబంధములతో
★ 245-కు మించిన బ్రాంచి ఆఫీసులతో అలరారుతున్నది.

కెనరా బ్యాంకి లిమిటెడ్

(స్థాపితం : : 1906)

రిజిస్టర్డుఆఫీసు: మంగుళూరు. అడ్మినిస్ట్రేటివ్‌ఆఫీసు: బెంగుళూరు.

వసూలు ఏజంట్లు నియామకపు

ప్రకటన

★

కడపజిల్లా, కడపతాలూకా, పువ్వగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పువ్వగిరి శంకరాచార్య మహాసంస్థానం (శ్రీ పువ్వగిరి మఠం) తాః అనంతపురం, నెల్లూరు జిల్లాలలో వుండుకున్న భూముల మక్తాలు, డిక్రీలు, ప్రామిసరీ నోటులు వసూలు చేయుటకు "వసూలు ఏజంట్లు" నియామకపు దరఖాస్తులు 30-3-68 తేది శుక్రవారం సాయంత్రం 3 గంటలలోగా కోరడమైనది. ఏజంట్ల వేతనములు వసూళ్ళమీద కమీషను పద్ధతిన ఏర్పాటుచేయబడును. మొయ్యిరూపాయలు రొకముగాగాని, రెండు వేల రూపాయలు కిస్తుతుచేయు స్థిరాస్తిని గాని హామీయిచ్చి వసూలు ఏజంటు పదవిలో ప్రవేశించవలసియున్నది. మిగతా నిబంధనలు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారి కార్యాలయము పనిచేయుకాలములో పొందవచ్చును.

—డి. ఎస్. శాస్త్రి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, శ్రీ పువ్వగిరిమఠం,
పోష్టుబాక్సు నెం. 27,
కడప

శ్రీ మూలాస్థానేశ్వరస్వామివారి
దేవస్థానము — సర్వేపల్లి
నెల్లూరు తాలూకా.

భూమి వేలము

ప్రకటన

★

పై దేవస్థానము హక్కు అనుభవము గల నెల్లూరు జిల్లా-నెల్లూరు తాలూకా సర్వేపల్లి బిట్-2 గడుగుంటపాళెం గ్రామంలో గల సర్వే నె 795/ఎ రు యు 1-00 క్టు జిల్లావరివత్తు హైస్కూలు ప్రక్కనగల మాగాణిభూమి 30-3-68 తేది ఉదయం 10 గంటలకు సదరు భూమి వద్ద బహిరంగ యాలములో శ్రీ నెల్లూరుజిల్లా అసిస్టెంటు కమీషనరువారి సమక్షమున విక్రయించబడును.

వివరములు, షరతులు కావలసినవారు సర్వేపల్లిలోనున్న పై దేవస్థానము ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి వద్ద తెలుసుకొనవచ్చును.

—జె. రామచంద్రయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సర్వేపల్లి.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 6 of 67 E. P. 107 of 67

గొంది రామబ్రహ్మంగారు —డి. హో.
కిలారు వెంకటనత్యనారాయణగారు S/o మల్లిఖార్జునుడుగారు పాః పెనమలూరు.
—వాది.

కృష్ణా డిస్ట్రిక్టు కంకిపాడు నబు రిజిష్ట్రారువారి యిలాకా పోరంకి గ్రామంలోని బెడ్డిమెంటుడెట్టరుకు సర్వనంపూర్ణ హక్కు భుక్తములుగల యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టువారు 22-4-68 తేదిన యీ నెంబరు డిక్రీకాపీక్రింద వేలం వేయుదురు.

షెడ్యూలు:- రి. సర్వే నె 469/1 రు యు 1-96 క్టు (0-794 హె.) శేరి మెరక భూమికి హద్దులు: [తూ] కిలారు జనార్దన రాంరెడ్డి కుమార్డు ఈశ్వరరెడ్డి [ద] కిలారు రామవయ్య [ప] దోడవరం రోడ్డు [ఉ] బందరు-విజయవాడ రోడ్డు యీ హద్దుల మధ్య యు 1-96 క్టు (0-794 హె.) శేరి మెరకభూమి డి. హో. కిమ్మతు రూ. 5000 అమీనా కిమ్మతు రూ 6000 లు.

—గొట్టిపాటి వెంకటేశ్వరరెడ్డిచౌదరి
డిక్రీహోల్డరు అడ్వకేటు.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

E. P. No. 208 of 1966

O. S. No. 421 of 1964

గుమ్మడి దిప్పయ్య అనే వెంకటప్పయ్య
—డి. హో.

1. ముక్కంటి దినకోటయ్య S/o పెద యెలమందయ్య 2. ముక్కంటి నాగేశ్వరరావు S/o దినకోటయ్య - సాః పటమట.
— బెడ్డిమెంటు డెట్టర్సు

కృష్ణా డిస్ట్రిక్టు విజయవాడ నబు రిజిష్ట్రరు యిలాకా పటమట గ్రామంలోని యీ నెంబరు డిక్రీకాపీక్రింద బెడ్డిమెంటుడెటర్సు తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 22-4-1968 తేదిన యాలము వేయుదురు.

షెడ్యూలు:- రి. సర్వే నె. 98/7 రు. యు0-93క్టు మెఃభూమిలో 1-వజె.డి.అర్. మొవ్వ నాగభూషణంగారికి విక్రయించిన యు 0-4 క్టు పోను మిగతా యు 0-33క్టు నివేశస్థలముకు హద్దులు: [తూ] సుంకర సుబ్బారావుగారి కాలియాకుల యిల్లు [ద] బాయింటు బజారు [వ] బాయింటు బజారు [ఉ] మొవ్వ నాగభూషణంగారి జల్లు. యీ హద్దుల మధ్యస్తమయిన యు 0-33క్టు నివేశన స్థలమును, నదరు స్థలంలోవున్న డాబాయిల్లున్నూ డాబాగదులలో మిగిలి వున్న దర్వాజాలు, కిటికీలు 18 శాఖులు వగయిరా యావత్తు కట్టడములునహడి. హో. కిమ్మత్తు రూ 3000 లు. అమీనా కిమతు రూ 4000 లు.

—గొట్టిపాటి మురళీమోహన్,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 126 of 1967

O. S. No. 213 of 1966

కలికి అదిశేషారెడ్డి —వాది.
గాలి నారాయణరెడ్డి - సాకిన-నెల్లూరు.
... —ప్రతివాది.

వాది యీ నెంబర్లు అప్పీలుకిక్రింద యాలం షరతులు నిర్ణయించమని కోరినందుకు ప్రతివాది అక్షేపణలకు 12-4-1968 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదాకు ప్రతివాది పైకోర్టుకు వగలు 11 గంటలకు హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల ప్రతివాది పరోక్షమందు యక్సుపార్టీగా తీర్మానించబడును.

—బి. వి. రమణారెడ్డి,
వాది అడ్వకేటు.

కావలి సబ్‌కోర్టులో

S. C. No. 291 of 67

కంచర్ల వెంకటనత్యనారాయణ —వాది.
1. గురవ్వడి విశాలక్షమ్మ 2. గురవ్వడి లక్ష్మి ... —ప్రతివాది.

వాది యీ నెంబరున ప్రతివాదులమీద దావాచేసినందుకు 2-వ ప్రతివాదికి నోటీసుకుగాను 15-4-1968 తేదికి వేయబడియున్నది. ఆ రోజు 2-వ ప్రతివాది యీ కోర్టులో వగలు 10 గంటలకు హాజరై తన అక్షేపణ తెలుపుకోవలెను. లేని యెడల తన పరోక్షమందు తీర్మానించబడును.

—ఎం. కృష్ణమూర్తి. వాదిఅడ్వకేటు.

తిరుపతి ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 157 of 1960

E. P. No. 86 of 1967

తిరుపతి మునిసిపాలిటి —వాది(డి.హో.)
ఇ. శ్రీదేవమ్మ, ఇ. విజయరామవులు
—ప్రతివాదులు (జె.డియస్.)

పై నెంబరు దావా డిక్రీకాపీని వాది ప్రతివాదులు వలన రాబట్టుకొనుటకుగాను 23-3-1968 తేది వగలు 11 గంటలకు ప్రతివాదులు పైకోర్టున హాజరయి అక్షేపణ లున్న తెలుపుకోవలయును. లేనిచో పరోక్షమందు దావా పరిష్కరించబడును.

—ఏ. కన్నయ్య,
డి. హో. (వాది) అడ్వకేటు.

జమీందారు

శ్రీ ప్లవంగ ఫాల్గుణ బహుళ అష్టమి శుక్రవారం 22-3-1968

కప్పల తక్కెడలు!

కొన్ని రాష్ట్రాలలో మంత్రివర్గాలవ్యవహారం, పార్టీల బలాబలాల వ్యవహారం కప్పల తక్కెడ చందం అయిపోయింది. ఏ ఒక పార్టీ ప్రభుత్వమేకాదు, కొన్ని పార్టీల సమైక్య ప్రభుత్వంకూడా నాలుగురోజులు నిలకడగా వుండే రాతే లేకుండా పోయింది. ప్రభుత్వాలు అస్థిమితమైనవి అయిపోగా; పరిపాలన ప్రజల కొరకుగాక, ప్రభుత్వాల మనుగడ కోసంగా పేలవంగా, ప్రతిష్ఠారహితంగా, పాక్షికంగా, లోపభూయిష్టంగా తయారయ్యాయి. అరాజక శక్తులకు, విధ్వంసక శక్తులకు, దేశద్రోహ శక్తులకు ఈ రాష్ట్రాలు బలమైనవిగా రూపొందుతున్నవి. ఈ పరిస్థితి ఇట్లనే కొంతకాలం కొనసాగితే, దేశం కల్లోలికమైపోతుంది.

బీహార్ లో కాంగ్రెస్ బలంతో 47 రోజులు పరిపాలనజేసిన శోషితదళ్ ప్రభుత్వం పడగొట్టబడింది ప్రతిపక్షాల ప్రభుత్వతనానికి ఓటుజేసిన కాంగ్రెస్ వాదులే, కాంగ్రెస్ బలపరచిన ఈ మంత్రివర్గాన్ని గద్దెదింపుటకు సహాయపడినారు. మొత్తానికి గత జనరల్ ఎన్నికల అనంతరం బీహారులో రెండు మంత్రివర్గాలు పడిపోయాయి; తమను అధికారంలో వుండనివ్వని వారిని అధికారంలో లేకుండా చేశామనే ప్రతీకార సంతృప్తి ప్రతిపక్షాలకు కలిగింది. ఈ ఓటమి, అవమానం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్‌దికాని, ఆయన పార్టీయైన శోషిత్ దళంది కాని కాదు; మంత్రివర్గానికి బయట వుండినా, ముమ్మాటికీ కాంగ్రెస్‌దే, కాంగ్రెస్ నాయకులదే. ప్రతిపక్షాల ప్రభుత్వాన్ని పడగొట్టి, అల్పసంఖ్యాక మంత్రివర్గాలను ప్రతిష్ఠించి నడిపించే కాంగ్రెస్ వ్యూహం ఘోరంగా విఫలమైంది.

బీహారులో ఇప్పుడు తిరుగుబాటు కాంగ్రెస్ నాయకుడు లోలా పశ్వాన్ శాస్త్రి అధ్యక్షత పతిపక్ష ప్రభుత్వం వునఃప్రతిష్ఠితమవుతుందో, లేక రాష్ట్రపతి పాలనే గత్యంతరమవుతుందో చెప్పలేము. 314 మంది సభ్యులుగల బీహారు అసెంబ్లీలో, 172 మంది సంతకాలతో కూడిన ఒక జాబితాను, 14 అంశాలతో కూడిన ఒక కనీస కార్యక్రమాన్ని కొత్తనాయకుడు గవర్నరుకు అందజేశాడనే వార్త వచ్చింది. కాంగ్రెస్‌నాయకుడు మహేష్ ప్రసాద్ సిన్హాకూడా ఏదో ప్రయత్నంలో వున్నట్లున్నది కాని, వ్యాత పూర్వకంగా మెజారిటీ చూపినవుడు యునైటెడ్ ఫ్రంటు నాయకుణ్ణే మంత్రివర్గాన్ని ఏర్పరచమని గవర్నరు కోరక తప్పదు. గవర్నరు ఒక నిర్ణయానికి వచ్చేలోగా, సంతకాలు జేసినవారిలో జారుకునే వారూ వుండరని సాహసించి చెప్పలేము. ఏమైనా పరిస్థితి అనిశ్చితము, అయోమయము అనేది సత్యం.

ఏ పార్టీకి అధికతమైన మెజారిటీలేని రాష్ట్రాలలో మంత్రివర్గాలు సాగడం దుస్కరమనేది ఒకటికి పలుసార్లు రుజువయింది. చిల్లరమల్లరపార్టీల కాంగ్రెస్ వ్యతిరేక మంత్రివర్గాలు కొనసాగవనేది తేలిపోయింది; బలంలేనివారిని గద్దెఎక్కించి, మంత్రివర్గాలు నడిపించే కాంగ్రెస్ కార్యక్రమమూ విఫలమనేది విస్పష్టమైపోయింది. వివాదగ్రస్తమైన, దావుబ్రతుకుల పోరాటంలో దినగండంగా వుండే బలహీన మంత్రివర్గాలకంటే, రాష్ట్రపతి పరిపాలనే ప్రజలకు సుఖశాంతులను ప్రసాదిస్తున్నదనేది పశ్చిమ బెంగాల్ నేటి అనుభవం చాటి చెప్తున్నది. అందువల్ల పార్టీల బలాబలాలు కప్పల తక్కెడగావున్న ఈ రాష్ట్రాలలో మంత్రివర్గాల నిర్మాణానికి పిరికికాకుండేవారికి, వారికి కాకుండే పిరికి అవకాశమిస్తూ పోవడం ప్రజలకు అపకారం చేయడమే అవుతుంది. ఈ మంత్రివర్గాల పరిపాలన తమ అధికారాన్ని నిలుపుకొనుటకేగాని, ప్రజాహితానికి కాదు. కాంగ్రెస్ అధికారంలోవున్నచోట ఒకవేళ ప్రతిపక్షాలుకుడి ఒక పార్టీకి వుపయోగపడితే పడవచ్చుగాక; ప్రస్తుతం ప్రభుత్వాలున్నచోట్ల ఏ పార్టీకి ఆపార్టీ తమ మంత్రుల ద్వారా తమతమ పార్టీలను బలపరచుకొనుటకు, భవిష్యత్తులో తక్కిన అన్ని పార్టీలపై తమ పార్టీ ఆధిక్యతను సంపాదించుకొనుటకు ప్రభుత్వాన్ని కాకట్టుపెట్టడం జరుగుతున్నది. అందువల్ల వీటికి స్వస్తిచెప్పి; ఈ వైషమ్య విద్వేష వినాశకర రాజకీయాలతో, దుర్బల పాలనతో గాసిచెందిన రాష్ట్రాలలో కొంతకాలం పాటు రాష్ట్రపతి పాలనను కొనసాగింది, పరిస్థితులు కొంతవరకు చక్కబడి, ఆ పిమ్మట ఎన్నికలు జరపడం మంచిదేమోనపిస్తుంది. ప్రజాస్వామ్యం పేరుతో రాజకీయపార్టీలు ప్రజలకు ద్రోహం చేయడాన్ని ఇక ఎంతమాత్రం సహించుటకు వీలులేదు

పార్టీల మార్పిడి రోజురోజుకు ఎక్కువైపోతున్నది. దీనిని నిరోధించుటకు అన్ని పార్టీలు కలిసి ఏదో చేయబోతున్నాయన్నారు. ఏమీ జరగలేదు. ఈ దురాచారం అరికట్టబడకపోగా, రోజురోజుకు ఎక్కువైపోతున్నది. ఇందులో కాంగ్రెస్ వాదులదే అగ్రతాంబూలంగా వుంటున్నది. ఈ పార్టీ మార్పిడులను కాంగ్రెసే పరోక్షంగా ప్రోత్సహిస్తున్నది. వ్యక్తిపక్షాలు నీవు నేర్పిన విద్యేకదా అంటున్నవి. అందువల్ల కాంగ్రెస్ ఈ విషయంలో ఆదర్శంగా వ్యవహరించవలసి వుంది. పార్టీకి వెన్నుపోటు పొడిచి వచ్చినవారికి కిరీటం పెట్టడం మానవలసి వుంది. సంయుక్త సోషలిస్టుపార్టీవంటి చిన్నపార్టీలకుండే ఆత్మవిశ్వాసం, ధీమా కాంగ్రెస్‌కు లేకపోవడం సిగ్గుచేటే అవుతుంది. తాత్కాలిక రాజకీయ ప్రయోజనంకంటే, శాశ్వతమైన నైతిక విలువలకు కాంగ్రెస్ ప్రాధాన్యమివ్వవలసి వుంది. దాని ప్రవర్తనమీదనే యితర పార్టీల వైఖరి ఆధారపడి వుంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిర్దుష్టంగా వ్యవహరించడం అవసరమని హెచ్చరిస్తున్నాము.

కాంగ్రెస్ మరొక ముఖ్యమైన విషయాన్ని కూడా గుర్తించవలసి వుంది. నేటి పరిస్థితులను ఒంటరిగా ఎదుర్కొనే శక్తి, స్వతంత్రంగా వ్యవహారాన్ని నడిపే బలం- కనీసం కొన్నిరాష్ట్రాలలోనైనా- కాంగ్రెస్‌కు లేదు. ఈ నగ్న సత్యాన్ని కాంగ్రెస్ ఒప్పుకోక తప్పదు. అందువల్ల కార్యక్రమాలలో, విధానాలలో, ఆలోచనలలో, అభిప్రాయాలలో కుడి ఎడమలుగా తనతో పికిళ్ళాడించే పార్టీలను, యీ గ్యులైన వ్యక్తులను కలుపుకొని, శక్తిని పుంజుకొని పటిష్ఠమైన, నీతివంతమైన, జనరంజకమైన పాలనను ప్రసాదించి; దేశాన్ని కల్లోలంనుండి, అరాజక శక్తులనుండి కాపాడవలసి వుంది. ఇది కాంగ్రెస్ మీదవున్న పవిత్ర ధర్మమని మనవిజేస్తున్నాము.

— —

ఈవారం విశేషాలు

ఎవరికి రక్షణ వుంది?

ఈ దేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రాణాలకే రక్షణ లేకుంటే ఇక సామాన్యుని గతి ఏమిటి?

13 తేది మధ్యాహ్నం కోర్టు హాలులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా పిటో గుజరాత్ కేసులో తీర్పు చెప్తున్నారు. మరిద్దరు న్యాయమూర్తులు శ్రీ వైద్యలింగం, శ్రీ గ్రోవర్ ప్రక్కన కూర్చొని వారికి సహాయపడుతున్నారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అంతా వున్నారు. ఒక 37 ఏళ్ళ యువకుడు- పేరు వకామోహన్ దాస్ అట- కత్తి చేతబట్టుకొని చల్లగా ప్రధాన న్యాయమూర్తి మీద దూకబోయే సరికి, ఆయన చూచి నివారించుకున్నాడు; వైద్యలింగం వైపు తిరిగేసరికి ఆ యువ తప్పించుకున్నాడు; అకరుకు అదుర్యార్లుడు శ్రీ గ్రోవర్ మీద పడ్డాడు; తలకు కత్తి గాయం తగిలింది. అప్పటికీ హిదయతుల్లా అదుష్టవిదేయి పట్టుకున్నాడు; లేకుంటే గ్రోవర్ ప్రాణానికి హాని కలిగివుండేది. ఇదంతా అయిపోయిన తర్వాత పోలీసులు రావడం, వాణ్ణి పట్టుకొనిపోవడం జరిగిందనుకోండి! దెబ్బతిన్న శ్రీ గ్రోవర్ కూడా గండంగడచి, కోలుకుంటున్నారు.

—కొరవ 5 వ పేజీలో

జనవాణి

శిస్తు వసూళ్లు- పిర్యాదులు

నెల్లూరు జిల్లా రెవిన్యూ అధికారి గారు పై అధికార పత్రరువుంటూ ఈ 1377 ఫసలీ శిస్తు నాల్గు వాయిదాలది మార్చి 31 తేదీలోగానే వసూలు చేయాలని గ్రామాధికారులను ఒత్తిడి చేస్తున్నట్లున్నది. ఇలాంటి పత్రరువు లేదైనావుంటే గ్రామాధికారులకు వ్యాతమూలకంగా అందజేస్తే వారు గట్టిగా చర్యలు తీసుకోగలుగుతారు. అయినా బి. ఎస్. ఓ. ల ప్రకారం నాల్గు వాయిదాల్లో చెల్లించుటకు వున్న అవకాశాన్ని పేరైతు వదులుకుంటాడు- వృద్ధావయానతప్ప!

మార్చి 31 తేదీ లోగా శిస్తు లంతా వసూలు చేసెయ్యాలనే ఆదేశముంటే దాన్ని నడలించడం మేలని మనవి.

కోవూరు తాలూకా. —ఒక రైతు.

♣

నాకు నెల్లూరుతాలూకా కొండాయపాళెంలో యు 2-44 క్టు భూమివుంది. దానిశిస్తు రూ 35 లకు పెంచుతూ నాకొక నోటీసుపంపారు. అక్షేపణలుంటే 30 రోజులలోగా తాసిల్దారుగారికి తెలుపుకోవలసింగా అందులో వుదహరించారు. ఆ ప్రకారమే నేను నాకున్న అక్షేపణలను తెలుపుతూ వ్రాసుకున్నాను. కాని మునసబుగారు శిస్తు నిలువునా చెల్లించమని కూర్చున్నారు. తాసిల్దారుగారినుండి ఇవాళ వచ్చినతర్వాత కట్టగలనని చెప్పినా వినలేదు. మరునాడు ఇస్తి నోటీసు తీసుకొచ్చారు. చేయునదిలేక చెల్లించాను. గ్రామాధికారులు రైతులపై ఇలాంటి జులుం జరుగకుండునట్లు చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టరుగారిని ప్రార్థిస్తున్నాను.

నెల్లూరు —జి. సుబ్రహ్మణ్యం,
రిటైర్డ్ సివిల్ ఇంజనీరు.

••• చిత్తుచిత్తు, నుగ్గునుగ్గు అయిన టూరిస్టుబస్సు •••

9 తేది అప్పయ్య గేటువద్ద సర్కార్ ఎక్స్ ప్రెస్ గుద్ది చిత్తుచిత్తు నుగ్గునుగ్గు అయిపోయి, 12 మందిని బలిగొన్న ప్రమాదానికి సంబంధించిన టూరిస్టు బస్సు (ఎ. పి. కె 9069)

ఎడమవైపు

తూర్పుముఖంగా పోతుండిన బస్సు, ఎక్స్‌ప్రెస్ మాతానికి దూరంగా బినరివేయబడి పడమటి ముఖం కావడం చూడవచ్చు.

కుడివైపు

పిల్లికలు పేలికలుగా వచ్చడి వచ్చడిగా ఆ బస్సు ఏ విధంగా నలిగిపోయిందో ఈ చిత్రంలో చూడవచ్చు.



సంకటంలో పడిపోయిన బెంగాల్, పంజాబ్, అస్సాం

దేశాభిమానంగల పార్టీలు ఈమూటికీ విమోచన మార్గాలను వెతకాలె!

వార్తలబింటున్నాము. వర్యవసానం? బంగాళం, పంజాబ్, అస్సాం—ఈప్రదేశత్రయం సంకటంలో పడినవి. దేశాన్ని సంకటంలో పడవేసినవి. దేశాభిమానంగల పార్టీలన్నీకలిసి ఈమూటికి విమోచన మార్గాలను వెతకవలెను. అయూబ్ ఖాన్ అస్థితిలోవున్నా—అయూబ్ తర్వాత విమవుతుంది పాకిస్తాన్ అనేఆందోళన అసీమలో వున్నా—భారతదేశంపై దండెత్తే ప్రయత్నాలను పాక్ ప్రభుత్వం విరమించలేదు. సమయంవస్తే దూకడానికే తయారీలో వున్నది. పైనుంచి 'ఆదరణ' రాక, నిల్చి వున్నది. ఇట్టివరిస్థితిలో మన సరిహద్దు రాష్ట్రాలు మూడు ఏదోఒకదంగా మొట్టమొదట దెబ్బతినగలవు. అట్టి దురవస్థ రాకుండా కాపాడుకోవలెను; వస్తే, దెబ్బకు రెండుదెబ్బలు కొట్టేస్థితిలో మనం వుండవలెను. అందుకై ఈరాష్ట్రాలలో మన రాజకీయ స్థితి ప్రశాంతంగా వుండవలెను. కల్లోలం అందులో వుండరాదు.

కాని, ఈదృష్టితో మన ప్రభువులు, ప్రతిపక్షాలవారూ సమస్యను పరిశీలిస్తున్నారా?

ఎత్తుకు పైఎత్తు వేసుకుంటూ రాజకీయ పక్షాలు ఈప్రదేశాలను పావులుగా వాడుతున్నారు. ఇదిన్యాయమా, ధర్మమా?

, , ,

ఆవల పాకిస్తాన్ తూర్పున, మన బంగాళం సరిహద్దున ఏమిజరుగుతున్నదో గమనించారా?

అక్కడ నేషనల్ అవామీ పార్టీ (జాతీయ ప్రజాపక్షం) పాకిస్తాన్ కమ్యూ

వారం వారం
లోక దృష్టి

నిస్టుపార్టీ వశమై వున్నది. దానికి నాయకుడుగా వుండిన మౌలానా భాషానీ పెత్తనాన్ని వదగొట్టినామని ఆ పార్టీలోని 'రష్యనులు' ప్రకటిస్తున్నారు. అబద్ధం—అతడే మొనగాడు - పెత్తనంలో అతడే వున్నాడు—అని అందులోని 'చైనావారు' అంటున్నారు.

భాషానీ 'చైనా పక్షం'తో కలిసిపోయి మళ్ళీ అవామీ పార్టీకి అధ్యక్షుడు కావలెనని ఎత్తువేశాడు—ఫిబ్రవరి 11 న ప్రదేశ్ సభలో (పార్టీ సభ్యులసభలో) ఆయనమద్దించివేశారు—అని 'రష్యనులు' వాదిస్తున్నారు. భాషానీస్థానే ప్రొఫెసర్ ముజఫర్ అహ్మద్ ఎన్నికైనాడని వారివట్టు. ఆ సభ అక్రమమైనదని భాషానీ ప్రకటన.

1966 మధ్యనుంచీ కమ్యూనిస్టు పార్టీలోని రెండు బృందాలకూ అవామీ పార్టీలో సంఘర్షణ ఆరంభమైనది. 1967 ఆగస్టులో మైమెన్‌సింగ్ శాఖలో 'చైనా బృందం' 'రష్యా బృందం' వారిని తరిమివేసింది. అందువలన నవంబర్ అఖరులో మౌలానాభాషానీ నమావేశపరచిన అవామీ పార్టీ సభ్యుల ప్రదేశ్ కమిటీకి 'రష్యాబృందం' రాలేదు; నిరసనతెల్పింది. పైగా డిసెంబర్ మధ్యలో ఢాకాలో మరొక పార్టీ సభను పిల్చింది. అంతట ప్రధాన కార్యదర్శియైన ఉస్మానీ సాహెబును (రష్యా బృందం) మౌలానా భాషానీ తొలగించాడు. ఆతర్వాత పైని చెప్పినట్టు ఫిబ్రవరి 11 న పార్టీ సభలో భాషానీ 'రష్యా బృందం' వలుకుబడిచే దింపబడెను. (బృందాలకు పేర్లు మేము పెట్టలేదు. వృత్తాంతదాతలే పెట్టినారు—దే.ద్రి.)

ఇక ఈవైపున మన బంగాళంలో స్థితి ఏమన్నారా? మార్క్సిస్టుపార్టీ బంగాళం శాఖలో మితవాదులకు(!) — అతివాదులకు మధ్య పోరు జరుగుతున్నది. ప్రదేశ్ పార్టీలో అతివాదులకు (నాగ్జాల్‌బారీ బృందానికి) మెజారిటీ వచ్చిందనుకుంటున్నారు. మొత్తం 23 వేలమంది సభ్యులలో 15 వేలమంది వీరివైపే వున్నారం వుకారు. ఈ బృందానికి బలం ఎక్కువవుతున్నది — ముఖ్యంగా విద్యార్థులలో! ప్రదేశ్‌లోని కాలేజి యూనియన్లలో 65 శాతం వీరికి వశమైవున్నవి.

ఎన్నికలలో నాగ్జాల్‌బారీ బృందానికి నమ్మకంలేదు. బంగాళం— ఉత్తరప్రదేశ్—కేరళ అనుభవాలవలన వీరిచ్చే నినాదమే మనగా: 'రైతుల తుపాకులు కావలెను—మధ్యంతర ఎన్నికలు వద్దు.' సాగులో వుండే భూమిని మినహాయించి మిగిలిన తేయాకుతోటలు వగైరా జోత్దారులన్నీ మనవి—అనే వకాలతో వీరు జనాన్ని

—కొరవ 7 వ పేజీలో

Nellore Municipality

TENDER NOTCE

Sealed tenders will be received for the work mentioned below in the prescribed form in the Municipal Office, Nellore upto 4-00 p. m. on 25-3.68 by the undersigned. Tenders received shall be opened at 4-30 p. m. on the same day in the presence of the tenderers present–Tender documents can be had on payment of Rs. 2—06 for the work in the Municipal Treasuary on or before 23-3-68 in the Municipal Office. Tender deposits shall be paid on or before 25—3—68 into the Municipal Treasuary and challan enclosed with the tender.

S. No.	Name of the work	Estimate Amount	Tender Deposit
1.	Construction of 60 platforms with lead off drains to the new public fountains	Rs. 13 500.	Rs. 675.

—M. Venkateswara Rao,
Secretary Incharge.

లోకవృత్తం
లోక సంచారి

కమ్యూనిస్టు సీమలు స్వేచ్ఛకై తపించి పోతున్నాయి- మనం వున్న స్వేచ్ఛను వినియోగించుకోలేక పోతున్నాం!!

పోలాండ్-జెకోస్లవేకియా-ఇండియా-అమెరికా, ఈ దేశాలలో జరిగిన కొన్ని సంఘటనలనుబట్టి మనది విశ్వప్రపంచమే వనిపిస్తుంది. ప్రస్తుతం అనేక సీమలుగా, రెండుమూడు ప్రపంచాలుగా మనం విడివడివున్నాం. కాని మనలను ఎదుర్కొనే సమస్యలనుచూస్తే, అందరం బిన్నములమై ఒకరివద్ద ఒకరు నేర్చుకోవలసిన సంగతులెన్నోవున్నవనిపిస్తుంది.

కలహప్రభుత్వం మనకు ఒంటబట్టింది గనక ఒకరిపై ఒకరం అర్భాటాలుచేసి వ్యగల్పిస్తాం.

మనం వాస్తవికవాదులంకాము. ఆత్మవంచకులం. ఏదోఒక వాదానికో, వివాదానికో బద్ధులం. అది వస్తే దేశం, సమాజం, లోకం వెంటనే మరామత్ ఐపోతవని నమ్మకం.

పోలాండ్ కమ్యూనిజంలో జ్ఞానస్నానం చేసింది. ఇటీవల ఆ సీమలో

—కొరవ 7 వ పేజీలో

చేరండి

హైయ్యర్ సెకండరీకోర్సు కరస్పాండెన్సుద్వారా ఉత్తీర్ణులుకండి!!

15 సం॥ పైబడి 8-వక్లాసు పాసైన బాలురు మొదటి సంవత్సరం కోర్సుకు చేరవచ్చును. బాలికలకు ఈ నిబంధనేమీలేదు. ఫీజు సం॥ నకు రూ. 50/- మాత్రమే. షెడ్యూల్డుకులముల/తెగలవారికి ఫీజేమీలేదు. సెంట్రల్‌బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌వారి ద్వారా నిర్వహింపబడు ప్రైవేటుకోర్సులో చేరుటకు ఆఖరుతేది 31-3-68. ప్రాస్పెక్టుసుకొరకు రిజిస్ట్రారు కరస్పాండెన్సు కోర్సస్ స్కూలు, డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ 23/5 శక్తినగర్ ఢిల్లీ-7 వారికివ్రాయండి.

davp - 67-523.

కోట గ్రామ పంచాయతీ - గూడూరు తాలూకా - (నెల్లూరుజిల్లా)

టెండరు నోటీసు

R C No. 55/68 dated 19-3-68.

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని 4-4-1968 తేదిన సాయంత్రం 4 గంటలవరకు స్వీకరింపబడి, అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల ఎదుట తెరువబడును. 100-కి రూ. 5/- చొప్పున ధరావతు చెల్లించవలెను. ధరావతు చెల్లించనిటెండర్లు అంగీకరింపబడవు. వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నె.	పనివివరము	ఎస్టిమేటువిలువ
(1)	కోట గ్రామంలోని తూర్పువీధి తారుచేయుట	రూ. 4800/- లు.
(2)	దిబో మధ్యవీధి తారుచేయుట	రూ. 4200/- లు.
(3)	దిబో అల్లారెడ్డి కన్నమ్మ యింటివద్ద నుండి ఎం. శ్రీనివాసారెడ్డి ఇంటివరకు మరియు ఎం. గోపాలరెడ్డి యింటివరకు తారుచేయుట	రూ. 3700/- లు.

—యం. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. కోట.

నెల్లూరు నుచ్చట్లు

విమర్శకుడు

కుట్ర లేదా?

ఈ రోజుల్లో గాంధీ మహాత్ముడు మంత్రిగావుండినా, కాటవాలిపించుకొని వుండాల్సిందే. అటువంటప్పుడు ఇకమంత్రులుగావున్న మానవమాత్రులనంగతి లెక్కా వక్కా? అందులో మానముద్రాలంకారుడైన మంత్రి నలమోతు చెంచురామానాయుడుగారు వీటినుండి ఎట్లాతప్పించుకోగలుగుతారు?

మరికొందరు మంత్రులతోపాటు, చెంచురామానాయుడుగారి పైన కూడా కొన్ని ఆరోపణలు జరగడం, కొన్నింటిని అయనఖండించడం, మరికొన్నిటిని ముఖ్యమంత్రి తాను విచారించగలనని చెప్పడం దినపత్రికలలో చదివేవుంటారు. ముఖ్యమంత్రి ఒకమాటన్నారు– ఇది రాజకీయ దురుద్దేశ్యంతో జరిగిన విచారణకూడదని హెచ్చరించారు. ఈ మాట యథాలాపంగా అన్నది కాదేమోనని మేము వూహిస్తున్నాము. ఆరోపణలమీద విచారణ జరుగుతుంది, పర్యవసానం తెలస్తుంది; దానితో మనకు నిమిత్తంలేదు. ఆరోపణలు నిజమైనవైతే, అందులో స్వార్థమున్నట్లుతేలితే ఫలితాన్ని – చెంచురామానాయుడుగారు కాదు, మరెంత గొప్పవారైనా – అనుభవించక తప్పదు. ప్రజాస్వామ్యంలో అభిలషణీయమైనవిషయం అది.

కాని ఈ ఆరోపణల వెనుక రాజకీయాలు లేవా అనేది పరిశీలనార్హమైన అంశమని మా అభిప్రాయం. ఇందులో కుట్రేమిలేదా అనేదికూడా పరిశీలించదగిందేనని మా వుద్దేశ్యం.

నాయుడుగారి మంత్రిత్వం మామూలు పరిస్థితుల్లో వచ్చిందికాదు; రాష్ట్రరాజకీయాలలో రెండు శక్తుల పోట్లాట మధ్య వచ్చింది; అసాధారణపరిస్థితిలో వచ్చింది; వర్గ రాజకీయాల మూలంగావచ్చింది. నాయుడుగారి మంత్రిత్వం, ముఖ్యంగా ఆయన జిల్లాలో, ఒక వర్గానికి కంటకప్రాయమైంది. ఆ వర్గ ప్రాబల్యానికి తీరని వ్యతిబంధకమైంది. అందువల్ల దానికి ఎసరుపెడితే, వారిని అప్రతిష్ఠ పాలుజేస్తే అడ్డం పోతుంది; కనీసం ఆ నాయకత్వం దుర్బలమైపోతుంది. ఈ దురుద్దేశ్యంతోనే నాయుడుగారిమీద ఆరోపణల తాపితా నెల్లూరులోనే ప్రారంభమైంది, సంవత్సరం క్రితమే ప్రచారమైంది. మధ్యలో అనుకూల వాతావరణం లేదుకాబట్టి మరుగున పడింది. ఇప్పుడు పైకివచ్చింది. అప్పుడు నెల్లూరులోకాని, ఇప్పుడు హైదరాబాదులో కాని, దీనిని చేపట్టింది ఒకే వర్గమనేది గమనించవలసిన ముఖ్యాంశం. "మొట్టమొదటగా ఈ వ్యవహారాన్ని ప్రజలదృష్టికి తీసుకవచ్చింది 'యూత్ కాంగ్రెస్'. ఆ నాటి మాటకు ఈ నాడొక రూపం ఏర్పడింది... కాననసభతో ఇది ఆగలేదు. పార్లమెంటు భవనాన్ని కూడా యిది ప్రతిధ్వనించబోతుంది. రాష్ట్రపతి దృష్టికి కూడా పోబోతుంది." అని ఆ పత్రిక వ్రాస్తున్నది. దీనిని బట్టి దీని వుట్టుక ఎక్కడనో తెలిసికోవచ్చు. ఏమి జరగబోయేది కూడా అధికారయుతంగా చెప్పడంలోనే మూలాన్ని గ్రహించవచ్చు. స్థానికంగా ప్రారంభమైన వ్యవహారానికి, రాష్ట్రస్థాయిలో ఏదో ఆసరా దిక్కింది. అంతే. అందువల్ల ఈ ఆరోపణలు ప్రజాహిత దృష్టితో జరిగినవికావని, రాజకీయకక్ష, కుట్ర దీని వెనుక వున్నాయనే నిర్ణయానికి రావడం తప్పుకాదు.

ఏ దృష్టితో జరిగినా ఆరోపణలే కదా! నిజమే! నాయుడుగారు మంత్రి; కాంగ్రెస్‌వాది; వర్గరాజకీయాలకు అతీతుడైనవాడు కాదు. అధికారంలోవున్న కాంగ్రెస్ వాదులను అస్పదులనుచేసే అవలక్షణాలు కొన్నైనా నాయుడుగారిని అవహించకుండా, పీడించకుండా, పోయే అవకాశం లేదు. పార్టీరాజకీయాలలో, అందునా వర్గరాజకీయాలలోనేవుంది భండాలమంకా. ఎంత మంచివాడైనా, ఎంత నీతివంతుడైనా ఎంత నిజాయితీపరుడైనా ఈ రాజకీయ సుడిగుండంలోపడితే యిక మోక్షంలేదు. ఎన్నికల నిధులు వసూలుచేయాలి, ఎవరినో / దులు దండాలు, వర్గాన్ని నిలబెట్టుకొనుటకు ఎవరినైనా దగ్గరకు చేర్చాలి, అడ్డదుడ్డంగా పీమైనా చేయాలి. ఇది ఒక మంత్రి విషయంకాదు; అందరిదీ ఇదే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో అవవాదుకు గురికాకుండడం బ్రహ్మకుకూడా తరంగాదు!

అందరు కాంగ్రెస్‌వాదులలో లేని అవలక్షణంఒకటి నాయుడుగారిలో అవసంగావుంది. చెప్పతగింది, చెప్పవలసిందికూడా చెప్పలేకపోవడం; చెప్పింది చేయలేకపోవడం; చేసింది సమర్థించుకోలేకపోవడం; ఎవ్వరినీ మెప్పించలేకపోవడం; మరుగ్గా, చైతన్యవంతంగా వ్యవహరించలేకపోవడం – ఈ బలహీనతలు మంత్రి అయినతర్వాతకూడా వారిలో పోలేదు; పోగొట్టుకునే ప్రయత్నమూలేదు. మంత్రి అయినతర్వాత వుండవలసిన దొరవలు, మెళకువలు, నాజూకులు, జాగ్రత్తలు, అప్రమత్తతలు వారికి అలవడలేదు. మంత్రి అయినతర్వాత వ్యక్తులతో నెరపవలసిన సంబంధాల సరళి వారికి తెలియలేదు. నెల్లూరుకు, హైదరాబాదుకు; జి. వి. కు, మంత్రిత్వానికివున్న అంతరాలను వారు అవగాహన చేసుకోలేదు. ఒక్కమాటలో చెప్పవలసివస్తే తన అంతస్తుతోపాటు తాను పెరగలేదు. వీటన్నిటి పర్యవసాన ఫలితానికి నాయుడుగారు ఈనాడు గురికాకతప్పలేదు.

నాయుడుగారి రాజకీయ జీవితానికి రాణింపును, వ్యక్తిగా ప్రేమ గౌరవాలను సంపాదించి, స్థానికంగా అభేద్యుణ్ణి గావించిన విశేష గుణాలు కొన్ని వున్నాయి. నిలకడతనం, నిజాయితీ, నిష్పక్షపాతం వంటివి వారి వున్నతికి సోపానాలైనాయి;

29 తేది పత్రికలేదు

ఉగాదినందిక కారణంగా 29-3-68 'జమీందారైతు' వెలువడదు. ఈ అసౌకర్యానికి మన్నించవలసిందిగా పాఠకులను కోరుతున్నాము.

—మేనేజరు

వారిని ఇన్నాళ్లు ఇవే కాపాడాయి. ఈవిషయంలో వారిలో మార్పులేదు. వారిని అపోహపడడం, అనుమానించడం, అవమానించడం అవధారమే అవుతుంది. వారిలో రావలసినమార్పుల్లా– అవాంఛితవ్యక్తులను, తనకు చెడ్డపేరుతెచ్చే వ్యక్తులను దూరంగా వుంచగలగాలె. అది చేయలేనందువల్లనే నేడు అవవాదులకు గురికావలసివచ్చింది; మచ్చతెచ్చుకోవలసివచ్చింది.

బొగ్గేరు మురగళ్ళ

అత్మకూరు తాలూకాలో 7 లక్షలు కాబోలు ఖర్చయి నిల్చివున్న బొగ్గేరు స్కీముకు 3 లక్షల; మురగళ్ళ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు రూ 1,32,670 లు మంజూరైందని చెప్తూ; చేసిన వాగ్దానాన్ని నెరవేర్చినందుకు ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డిగారికి, శాసనసభ్యులు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి కృతజ్ఞత తెలియజేస్తున్నారు.

బొట్లిగూడూరు మర్డరు కేసులో శిక్షలు

17-11-67 తేది రాత్రి పిక్కలి పెద కొండయ్యను కొట్టి చంపారని పదిమంది మీద మోపబడిన నేరాన్ని అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ ఎం. వి. ఆర్. శాస్త్రి విచారించి; చందలూరు కొండయ్య, పాటిబోయిన నరసయ్య, రేగలగడ్డ బాలవాగయ్య, కమ్మ వెంగన్నలకు మాత్రం రెండేసి సంవత్సరాల వంతున కఠినశిక్ష విధిస్తూ, మిగిలినవారిని వదలివేస్తూ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు స్పెషల్ పబ్లిక్‌ప్రాసిక్యూటరు శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయిల పక్షంగా శ్రీ సి. శ్రీనివాసులు, సి. నంజీవరావు వాదించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా విరమించుకున్న తర్వాత శ్రీ శ్రీనివాసులు డిఫెన్సు న్యాయవాదిగా వాదించిన మొదటికేసు ఇది. ఈ కేసులో శిక్షించబడిన నల్గురు జామీనుమీద విడుదలైనారు.

రేప్ కేసులో శిక్ష

22-10-67 తేది జొన్నలగడ్డ వెంకమ్మ అనే ఆమెను చెరిచాడని, కందుకూరు తాలూకా, గుండ్లపాళెంవాసి మందలవు కొండయ్యపై మోపబడిన నేరాన్ని, కావలి అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ ఆర్. వి. కె. విశ్వేశ్వరరావు విచారించి, ముద్దాయికి రెండేళ్ళ కఠినశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు స్పెషల్ పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా శ్రీ సి. రామకృష్ణ; ముద్దాయి పక్షంగా శ్రీ ఎ. వి. సుబ్బారావు (కనిగిరి), సుబ్బానాయుడు (కందుకూరు) వాదించారు.

మరణం

అర్యవైశ్య కల్యాణమంటపం కార్యదర్శి శ్రీ గునుపాటి కృష్ణయ్యశెట్టి తన 66-వ ఏట 19 తేది మరణించారు. వారి కుటుంబానికి, కల్యాణమంటపం అధ్యక్షులు శ్రీ రాయవరపు శంకరయ్యగారు సానుభూతి తెలియజేస్తున్నారు.

బ్రహ్మదేవం సొసైటీ

విశాల సహకార పరపతి సంఘానికి హోరాహోరీగా జరిగిన ఎన్నికలో శ్రీ తిక్కవరపు యానాదిరెడ్డివర్గం విజయం పొందింది. శ్రీ యానాదిరెడ్డి అధ్యక్షుడుగ, శ్రీ బండి దశరథరామరెడ్డి ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రామకృష్ణ జయంతి

ప్రాగ్రసివ్ యూత్‌యన్ ఆధ్వర్యాన శ్రీ రామకృష్ణ పరమహంస, శారదాదేవి, వివేకానందుల జయంతి 28 తేది సా. 6-30 గంటలకు టవర్‌హాలులో జరుగుతుందని, శ్రీ సత్యానందస్వామి వుపన్యసిస్తారని, అందరూ రావలసిందని శ్రీ నుంకు శంకర్ ప్రత్యేకాహ్వానం.

— —

కావలి మునిసిల్ ఎన్నికలు

త్రాసు తల్లక్రిందైనట్లే!

రామమూర్తి వగైరాలకు 20 లో 13 స్థానాలు రాగలవని అంచనా

పోలింగు జరగకపోయినా, ఫలితాలు మాత్రం అప్పుడే ఎవరినోటబట్టినా వినబడుతున్నాయి. త్రాసు తల్లకిందులై పోయిందా అని పిస్తున్నది. త్రాసు శ్రీ అయ్యవరెడ్డి వర్గీయుల ఎన్నిక గుర్తు. అయ్యవరెడ్డిగారి వర్గంలో ముఖ్యులైన శ్రీయుతులు సూనె సుబ్రహ్మణ్యం, నాగభూషణం, రమణారెడ్డిగారల గెలుపు పూర్తిగా అనుమానస్పదమైపోయిందని; అవతలివర్గంలో బి. రామమూర్తి, చక్కా సత్యనారాయణగుప్త వగైరాల గెలుపు ఖాయమని పరిశీలకులు చెప్పున్నారు. అన సంఘంనుండి పేర్లై, రామమూర్తివర్గంలో కలసిన వెంకయ్యగారి విజయంకూడా ఖాయమంటున్నారు. 20 స్థానాలలో రామమూర్తి వర్గానికి 13 రాగలవని నిర్ధారణగా చెప్తున్నారు.

శ్రీ అనం వెంకటరెడ్డి సపరివారంగా కావలిలో మకాంబెట్టి వీధి వీధి ఇల్లిల్లు తిరుగుతున్నారు. మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ గువ్వల వెంకటసుబ్బారెడ్డిగారు వీరితోటి వుండడం వలు విధాల వూహాగానాలకు దారితీస్తున్నది. ధన ప్రయోగం వుంటుందా అనే అనుమానం కలుగుతున్నది. వీరు రామమూర్తి వార్డు మీద ఎక్కువగా కేంద్రీకరిస్తున్నారు. ఈ వార్డులోని యావాదులిద్దరిని అర్ధరాత్రి సమయంలో తినుకపోవడం జరిగింది. ఎందుకో, ఏమో తెలియదు.

కాసవసభ్యులు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారలు కావలిలో దిగారు. వీళ్ళు ప్రచారంలో పాల్గొన్నట్లులేదు కాని, బహుశా తమ వర్గం పరిస్థితిని గమనించుటకో, వారికి ఆత్మవిశ్వాసం కల్గించుటకో వచ్చివుండవచ్చు. జి. వి. వైస్‌ఛైర్మన్ శ్రీ గొట్టిపాటి కొండవనాయుడు మాత్రం అహోరాత్రులు అవిరామంగా పనిచేస్తున్నారు. ఈసారి కొండయవనాయుడుగారికృపి ఫలిస్తుందనే చెప్పవచ్చు.

8 వ వార్డులో కాని త్రవ్వకం ప్రహసనం ఒకటి జరిగింది. స్పెషల్ ఆఫీసరు క్యాండిడేట్లను వెంటబెట్టుకొని పోయి ఎస్టిమేట్లువేయడం, పనులు మొదలు పెట్టించడం విమర్శలకు గురియైంది. అధికార్లు ఇలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వడం విచారకరం.

—మా. వి.

— —

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 334 of 67

కె. సత్యనాదు ... —వాది.

తోట శంకరమ్మ వగైరా —ప్రతివాదులు.

(2) తోట బాలయ్యగారికి:- నదరు నెంబరులో వాది నీమీద దావాతెచ్చినందుకు నోటీసుయిత్తం 25-3-68 దికి వాయిదా అయివున్నది. నదరు విషయమై మీకుగల ఆక్షేపణం వాయిదా రోజు పగలు 10½ గంటలకు పై కోర్టుకుహాజరై తెల్పుకునేది. లేనియెడల మీ పక్షమునందు తీర్మానంచబడునని రూఢిగా తెలుసుకునేది.

—కె. శంకరం, వాది అడ్వకేటు.

మాగాణి భూమి అమ్మబడును

నెల్లూరు టవున్ బిట్ II లో బాగా సారవంతమైన భూమి - మంచి పారుదల గలది 4½ యకరాలు అమ్మబడును.

వివరాలకు:-

Advt. Box No. 164.
Zamin Ryot - NELLORE.

వెంటనే కావలయును

(1) ఒక B. A., లేక B. Sc., లేక B. Ed., అభ్యర్థియు (2) తోటవని, ఆఫీసువనులు వగైరాలకు కొన్ని కాత్కాలిక ఖాళీలకు హిందూ బాల-బాలికలు 10 సం॥ మొ॥ 14 సం॥ వయస్సుగలవారును వెంటనే కావలయును - వివరములకు:-

యన్. ఏ. శేషయ్య,
4/216, ఉస్మాన్‌సాహెబ్‌పేట-నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు ట్రంకురోడ్డు తిప్పరాజువత్తం ఎదురువీధిలో 16/163 నెంబరుగల యిల్లు అమ్మబడును. 44 అంకణములలో రెండు తట్టుల బిల్డింగు, 22 అంకణముల ఖాళీస్థలము కలదు - కరెంటు, కుళాయికలవు.

వివరములకు:-

డి. రామలక్ష్మమ్మ,
శ్రీనివాసనివాస్
(అదే యింట్లో కావురం.)

అత్మకూరు గ్రామ పంచాయతివారి వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, అత్మకూరు గ్రామపంచాయతికి చెందిన ఈక్రింద వివరించిన హక్కులను 1968-69 సంవత్సరమునకు కార్యనిర్వాహకాధికారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని 27-3-68 తేది బుధవారము ఉదయము 9 గంటల నుండి పంచాయతి కార్యాలయ ఆవరణములో బహిరంగముగా యాలము వేయబడును.

వ. నెం.	వివరములు	ధరావత్తు
(1)	బస్‌స్టాండులో ఫీజు వసూలుహక్కు	రూ. 100/- లు.
(2)	కూరగాయల మార్కెట్టులో ఫీజు వసూలు	రూ. 50/- లు.
(3)	కూరగాయల మార్కెట్టులోని వెలుపలి మరియు లోపలికొట్లు ఫీజు హక్కు (కొట్టు 1-5)	రూ. 10/- లు.

——— టెండర్లు ———

1968-69 సంవత్సరమునకు ఈక్రింద తెలిపినవి నష్టయిచేయుటకు పై తెలిపిన అధికారిచే 27-3-68 తేది సాయంత్రము 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రము 4½ గంటలకు హాజరయిన టెండరుదారుల యెదుట పరిశీలించబడును.

(1)	దెత్తబండికి ఒక ఎద్దును నష్టయి చేయుట	రూ. 25/- లు.
(2)	స్టేషనరీ నష్టయి చేయుట	రూ. 25/- లు.
(3)	40 Watts Screuu type Electric bulbs నష్టయి చేయుట	రూ. 25/- లు.

ప్రతి అయిటమునకు సరిఅయిన ధరావత్తు చెల్లించి పాల్గొనవలయును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతి కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

— కార్యనిర్వాహకాధికారి - అత్మకూరు గ్రామ పంచాయతి.

రైతుకు సన్మానం

ఏ. సి. జయంతి సభ- చిత్రాల ప్రదర్శనం

అందరూ మరణిస్తారు, అనుమానం లేదు. కాని మరణించినవారందరినీ స్మరించడం అనేది జరక్కపోవచ్చు. నెల్లూరు మండలానికి సంబంధించినంతవరకు యిటీవలి కాలంలో అట్లాంటి స్మరణీయుల్లో ఏ. సి. వొకరు, సందేహంలేదు.

పాపం, ఆయన బ్రతికున్నప్పుడెప్పుడూ జన్మదినం జరుపుకున్నట్లులేదు. మూడేళ్ళ క్రితం అయిన కాగా రాజకీయ ప్రాబల్యంలోవున్నప్పుడు హైద్రాబాదునగరంలో '60 వ జన్మదినం' అని షష్ట్యబ్దపూర్తి జరుపుకోవడం జరిగింది. అది మినహా అయనెంతెప్పుడూ జన్మదిననాడు అంటూ జరుపుకున్నట్లులేదు.

అయన మరణించిన తర్వాత అయన అభిమానులు, అనుచరులు కొందరు 'ఏ. సి. జన్మదిన నాడు' అని వొకటి పెద్ద ఎత్తున ఏర్పాటుచేయడం జరిగింది. మొన్న 17 తేది ఆదివారం సాయంత్రం టౌన్ హాల్లో భారీఎత్తునే ఏర్పాటు చేశారు. అయిన జీవిత విశేషాలను దాపే ఛాయాచిత్రాలతో వొక ప్రదర్శనను టౌన్‌హాలు రీడింగు రూములో మూడురోజులపాటు వుంచారు. నరే యిక వుపన్యాసాలతో అయనకుకీర్తినివాళిఇచ్చారుఅంతా. అన్నిటికంటే వొక ముఖ్యమైన అంశం- ఈ ఏ. సి. జన్మదిన సందర్భంగా- వ్యవసాయంలో మార్గదర్శక ప్రయోగాలు చేస్తూ, శాస్త్రీయంగా సేద్యంచేయిస్తూ, కొత్తకొత్త పైర్లు పెట్టి పంటలు బాగా పండిస్తున్న కొత్తూరు అభ్యుదయరైతు శ్రీ వై. వి. రెడ్డికి ఏ. సి. నామ చిహ్నిత ముద్రవలకను బహూకరించింది, సరిగంచు పంచెతో సన్మానించారు.

సినిమాల్లో అడ్డదుడ్డమైన వేషాలేస్తూన్న వారికంటా వద్ద శ్రీ విరుదాలిచ్చి సన్మానాలుచేస్తూ రైవారాలుపడ్తున్న ఈరోజుల్లో, ఈ దేశంలో; పంటలు పండించి తిండి పెడ్తున్న రైతులకు వుట్టగతులు లేకుండా, ప్రాధాన్యత కొత్తిగా లేకండాపోతున్న ఈ రోజుల్లో ఏ. సి. పేరుమీదుగా అనామకులైన రైతులకు ఈ రకమైన గుర్తింపు గిచ్చి, సన్మానాలు చేయడం ప్రత్యేకించి హర్షించదగిన విషయం.

శ్రీ వై. వి. రెడ్డిగారికి చేసిన యీ చిన్న సన్మానం ఎంతో విలువైనది. ప్రతి సంవత్సరం యిట్లనే ఏ. సి. జన్మదినోత్సవ సందర్భంగా వొక్కొక్క అభ్యుదయరైతును గౌరవించాలని నిర్ణయం తీసుకోవడం ఎంతైనా ఆనందించదగిన విషయం.

ముందు, వెండి ముద్రవలక కాకుండా; గుంటీవారి "సాయిల్ టెస్టింగ్ కిట్" ను బహూకరించాలని అనుకొన్నారు. వకాలాగికి అది అందనందువల్లనేమో, ముద్రవలక బహూకరణ జరిగింది. కూసారవరిశోధనకు అనువుగా వుండే యీ "సాయిల్ టెస్టింగ్ కిట్" కహూకరణ అనేదే జరిగివుండివుంటే యింకా ఎంతో బాగుండేది. ఏ. సి. పేరుమీదుగానైనా మన రైతుల్లోశాస్త్రీయమైన వొకనవీన చైతన్యం వ్యాపించే అస్కారం కల్గించివుండేది.

ఇక సభావివరాలు:- ఏ. సి. ఫోటోగ్రాఫ్‌ల ఎగ్జిబిషన్. రెండు మూడువేల ఫోటోగ్రాఫ్‌లు ప్రదర్శనలో పెట్టారు. ఏ. సి. బొమ్మవున్న ఫోటోగ్రాఫ్ దొరికినదల్లా పెట్టారు. వీటి ముఖ్యమైన ఫోటోలు వీటికాదు అనే వివరణ కొత్తిగా వున్నట్లు లేదు. వీ. సి. బాల్యం, యవ్వనం, మున్సిపల్ నాయకత్వం, మంత్రిజీవితం, డొమెస్టిక్ జీవితం, స్నేహితుల మధ్య, అనుచరులమధ్య, నాయకులమధ్య ఏ.సి.-అని ఇట్లా వొక వర్గీకరణచేసి, విభజన చేసి వొక పద్ధతిలో ప్రదర్శన ఏర్పాటు చేసి వుంటే ఎంతో బాగుండేది.

ఏమైనా వున్నంతలో యీ క్రిక్కిరిసిన ఏ. సి. ఫోటోల ప్రదర్శన ఆకర్షణీయంగానే వుండింది. కలెక్టరు శ్రీ శంకరన్ అధ్యక్షతన జిల్లా రివెన్యూ ఆఫీసరు శ్రీ వి. చంద్రమౌళిగారు యీ ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు.

అనంతరం, శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభావేదికమీద శ్రీ వై. వి. రెడ్డిగారికి రైతు సన్మానం జరిగింది. మరువూరు కోదండరామరెడ్డిగారు మంచి ఫార్ములో వున్నట్లులేరు, కాని వొక గట్టి సూచనే చేశారు- ఏ. సి. జన్మదినాన్ని ప్రతిపీటా జరిపించడం, ఆ సందర్భంగా వొక రైతుసోదరుణ్ణి సన్మానించడం అనేవి శాశ్వతంగా జరిగేటట్లు యేర్పాట్లు చేయడం అవసరమన్నారు; ఏ. సి. జీవితానికి సంబంధించి 'సంపూర్ణ కార్యచరణ సమితి, వారు వొకవివులమైన సావనీర్‌కూడా ప్రచురణకు ఏర్పాట్లు జరుపుతున్నారన్నారు.

ఇక అరోజు మాట్లాడిన వారందరిలోకి శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు చాల ఒరిజినల్‌గా మాట్లాడారు; చాల బేలన్స్‌డుగాను, జరుపుగాను, లెవల్ హెడెడ్‌గాను వుంది ఆయన వుపన్యాసం.

చాలమంది రాజకీయ నాయకులకు వచ్చేపదవులు Historical accidents వంటివని, ఏ. సి. వంటి ప్రజానాయకుడికి వచ్చే పదవులు వేరుగా వున్నవన్నారు. ఏ.సి.లో ఏమి Equipment లేదనిపించిందా ఒకవిధంగా ఎక్కడకక్కడ, ఎప్పటికప్పుడు పెరుగుతూపోయి, తన వ్యక్తిత్వాన్ని పెంచుకొంటూ పోయే Expansive personality ఏ.సి. లో బాగా కనపడుతుందన్నారు.

తోడి మానవుణ్ణి, అనుచరుణ్ణి ఏ. సి. పరిపూర్ణ హృదయంతో ఆదరించకలు లేకుండా ప్రేమించేవారన్నారు; ఈ ప్రేమనుంచే ఏ. సి. సింహబలాన్ని పొందేవాడు- అని అన్నారు.

ఏ. సి. వ్యక్తిత్వాన్ని గూర్చి వొక్క మాటలో చెప్పాలంటే 'ధృతి' అనే పదం అయనకు అక్షరాలా వర్తిస్తుంది అన్నాడు. ధృతిఅంటే Fortitude-స్థైర్యం- అని అర్థం చెప్పుకోవచ్చు.

ఏ. సి లో ప్రధానంగా కనపడే యింకో లక్షణం 'అభయం' అంటే Fearlessness అన్నారు. Cowrdice అనేది ఏ. సి. లో కాగడాపెట్టి వెతికినా కనపడదన్నారు. Between cowardice and violence I prefer violence అని గాంధీ వొకదోట అన్నారట. Coward కాకుండా వుండడం అనేదానికి అంతశక్తి వున్నదంటాడు.

ఇక ఏ. సి. వ్యక్తిత్వంలో కనపడే మూడో ప్రధానలక్షణం 'శరణ' అన్నారు. ఎందరికో సహాయంచేశాడు ఏ. సి., కరణకు తన రాజకీయ శత్రువులనేవారికి సైతం విపరీతంగానే సాయంచేసేవాడ ఊ గాంధీగారు చంపోయినప్పుడు బెర్నార్డ్ షా అన్నాడట- It shows how dangerous to be too good అన్నాడట. ఈమాట ఏ. సి. కారణ్యానికి అక్షరాలా వర్తిస్తు దన్నారు. ఏ. సి. కొన్ని తప్పులు చేశాడంటూ సుభాస్‌బోస్‌గారి కొటేషన్ వొకటిచ్చారు. ఇట్లా కొటేషన్లు యిచ్చినందువల్లనే అయన వుపన్యాసం బాగున్నదనుకోడం కాదు. ఇంత దక్షతతో మౌలికంగా ఏ. సి. నాయకత్వ లక్షణాలను గూర్చి తూచినట్లుగా చర్చించడం అవురూపంగానే కనపడ్డది యీ విశేషరికి.

తర్వాత జాజామొహిద్దీన్, ఎం. సుందరాదారి, అంబన్, కోరాంత్తిన దిన్నయ్యగారలు మాట్లాడారు, ఏ. సి. గుణగానం చేశారు. సన్మానాంతరం వై. వి. రెడ్డిగారు ముచ్చటగా క్లుప్తంగా మాట్లాడుతూ తమ ఏ. సి.ని ఎప్పుడు కల్సుకున్నా-ఏం వై.వి. రెడ్డీ ఏంపైర్లుపెట్టావ్-అని అప్యాయంగా ప్రస్తావించేవాడని; ఆఅప్యాయమైనపలుకు తనకిప్పుడు స్మరణకొస్తుందని అర్ద్రంగా చెప్పారు. తనకిప్పుడు బహూకరించిన శ్రీ ఏ. సి. అనే అక్షరాలు లిఖించబడిన ముద్రవలక-వ్యవసాయరంగంలో తాను యింతదాకా చేసినకృషికి వొక భవ్యమైన ముద్రగా భావిస్తున్నట్లు చెప్పారు.

ఏ.సి. పేరుతో కొంతడబ్బు సేకరించబడి నిర్మాణంకూడా యింకా ప్రారంభం కాని ఏ. సి. స్టేడియంనుగూర్చి ఆర్.ఎల్. రెడ్డి అబర్లో ప్రస్తావించారు. ఆ స్టేడియం అయినా పూర్తయితే బాగుణ్ణు.

తర్వాత, వొకవిషయంమర్చిపోయాను. మన్నించండి. ఈజన్మదిన సందర్భంలోనే పద్మారి వెంకటేశ్వర్లుఅనే కవిగారు ఏ.సి. జీవితచరిత్రను బుర్రకథగా వ్రాశారు. అవున్నతకంకూడా ఆవిష్కరించడంజరిగింది. అరచన ఎట్లున్నదయ్యానంటే వొక్కమాటలో చెప్పాలంటే "It is killing the dead'- అని అనవల్సివుంటుంది.

—— మా. వ్ర. వి.

స్వర్గీయ డాక్టరు
అల్లాడి మహాదేవయ్య

స్వర్గీయ మామిడిపూడి
రామకృష్ణయ్య

ఈవారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

ఇది ఉన్మాదచర్య అని, పేపర్లలో తన పేరు ప్రముఖంగా పడుతుందనే వుద్దేశ్యంతో మన్‌మోహన్‌దాస్ ఈ అకృత్యానికి పాల్పడ్డాడని పోలీస్ అధికార్లు అభిప్రాయపడుతున్నారు. వీడు లోగడ బొంబయి హైకోర్టులో ఒక లైట్ వగుల గొట్టి శిక్ష అనుభవించినవాడట.

వాడు ఉన్మాది కాని, మరెవరన్నా కాని; దేశంలో ప్రభుత్వమంటే ఎంత నిర్వీర్యమైపోయిందో; దుర్మార్గులకు భారతదేశం ఎంత స్వర్గతుల్యమైపోయిందో ఈ సంఘటన ఎలుగెత్తి చాటుతుంది. దేశం ఏ దిశకు వయిస్తున్నదో ఈ విపరీతవృత్తాంతం చెప్తున్నది. ఈ హత్యాప్రయత్నం దేశంలో తీవ్రమైన కలవరపాటు కలిగించింది. ప్రభుత్వమంటే ప్రజల్లోవున్న సిరనభావం మరింత గాఢమైపోయింది. దుర్మార్గులకు సింహస్వప్నం కాలేకపోతే ప్రభుత్వమనేది వుంటేఏమి? లేకుంటేఏమి? ఇందిరమ్మా ఏమిచేస్తావో ఏమో!!

——

హైదరాబాదులేఖ

(మొదటిపేజీకొరవ)

ప్రతివజ్రాలవారు బావూజీ, గురుమూర్తి, తోట రామస్వామిగార్లనేకాక నలమోతు చెంచు రామా నాయుడు గారిని కూడా ఈ వారం రచ్చకీడ్చారు. రత్న నభాపతిచేసిన అరోపణలన్నీ నిరాధారాలని, రాష్ట్ర శ్రేయస్సును, న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని గర్జనాలను తీసుకొనడం జరిగిందని నాయుడుగారు తమ సహజధోరణిలో బదులు చెప్పారు. రత్న నభావతిచేసిన అరోపణల్లో కొన్నింటిని తామే స్వయంగా పరిశీలిస్తున్నామనీ, వివరాలన్నీ అందిన తరువాత వాటికి సమాధానం ఇస్తామని ముఖ్యమంత్రిగారు తీర్మానం చేసుకొని వెళ్లిపోయారు. ఐతే రాజకీయ కారణాలపైన ఇలాంటి అరోపణలు చేస్తున్నట్లు తెలిస్తే మాత్రం, రత్న నభావతిగారు కోరినట్టు విచారణ జరగడం కల్లఅని విస్పష్టంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఐతే అరోపణలు చాలా తీవ్రమైనవి. అలాంటివి అలోచించేటప్పుడు, ముఖ్యమంత్రి చెప్పినట్లు, అరోపించేవారు తగు బాధ్యతతో ప్రవర్తించాలి. ఏమైనా ముఖ్యమంత్రి బాగా పరిశీలనచేసి తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారని ఆశించ బడుతున్నది.

——

రైలులో దోపిడి

ఈమధ్య గుంటూరుజిల్లాలోని స్టువర్ట్‌పురం రైలు దోపిడి వంటిదే మొన్న నాయుడుపేట దగ్గర జరిగింది. ఈకథ వినండి:- మొన్న 18-19 తేది మధ్య అర్ధరాత్రికాలంలో మద్రాసునుండి కాకినాడ వస్తుండిన సర్కార్ ఎక్స్‌ప్రెస్, నూళ్లూరుపేట-నాయుడుపేట మధ్య నెలబల్లి రైల్వే స్టేషన్ దాటుతుండగా మూడో తరగతి స్త్రీల బోగీలోకి సుమారు 20-25 సంవత్సరాలలోపు యువకులిద్దరు (కాన్వెంటల్లాగా వున్నారు) ప్రవేశించారు. అందులో వొకతను కాకినిక్కరు, కాకిషర్టుతోను; ఇంకొకతను బ్లూషర్టు, కాకినిక్కరు వేసుకుని వున్నారట. మొదటివాడు ఎగేతి చెంగోనంగా వచ్చినట్లు నటించి ప్రయాణికురాలైన బొల్లు శివసామ్రాజ్యమ్మ (26 సం. వయస్సు-గుంటూరు బి.పూర్ణయ్య పాగాబి కంపెనీకి చెందిన సేలరాపీనరు బి. సుబ్బారావు భార్య అట) మెడలో తాళిబొట్టుతో వున్న బంగారు గొలుసు (సుమారు 5 సవర్లు) కత్తిరించి, ఇంకో చేత్తో కత్తి చూపిస్తూ లాగుతున్నాడట. నిద్రలోవున్న ఆమె యీ అలికిడికి కయవడి పెద్దకేకలు పెట్టిందట. ప్రక్కనున్నవాళ్ళులేచి కూర్చున్నారు. వాడు కత్తిచూపిస్తూ దంపేస్తానని బెదిరిస్తూ అరవంలో గదమాయిస్తూ, ఆ గొలుసు లాక్కొని రైల్వేలోగీలోని మరుగుదొడ్డివైపు పారిపోయాడట.

ఈ సందట్లోనే ఆ రెండోవాడు ఆ శివసామ్రాజ్యమ్మ లెదర్ సూట్‌కేసును ఎత్తుకొని, మరుగుదొడ్డిదగ్గరకు తీసుకెళ్లి, అంతా కోసేసి అందులోవుండే వెంగళదీరలు, బుష్‌షర్టులు (సుమారు 500 విలువ); డబ్బు రూ 50 లు తీసుకొని సూట్‌కేసును అక్కడేపడేశాడట.

వేమూరు 'జరీనాబీ' అనే ఆమె ధైర్యం చేసి ఎట్లనో అలారంచైన్ లాగగా ట్రయిన్ నెల్లిపల్లి అవుటర్ సిగ్నల్‌దాటి 3 ఫర్లాంగుల్లో ఆగింది వుట్‌బోర్డుమీదవుండిన మరిద్దరు దొంగలు మొత్తం నలుగురు కలిసి కట్టిగా యీ వస్తువుల్ని తీసుకుని పారిపోయారట.

పదిగీమిషాలు ఆగి ట్రయిన్ గూడూరు చేరినతర్వాత ట్రెయిన్ 2-45 గంటలసేపు స్టేషన్‌లోనేఆగిందివూర్తి విచారణకోసంగా. రైల్వే ఎస్. ఐ శ్రీ వి. పావన్న కేసు రికార్డుచేసుకున్నారు. నెల్లూరు ఎస్. పి. శ్రీ విజయరామరావు, రైల్వే డి. ఎస్. పి. వరదరాజ్‌గార్లు కేసు ఆచూకీకై నేరస్థలానికికూడా వెళ్ళివచ్చారు.

రాయవురం రైల్వే పోలీస్‌కానిస్టేబుల్ బీట్‌కానిస్టేబుల్‌గా ప్రతి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చేపద్ధతి వున్నదని; కాని నేరం జరిగినరోజు రాత్రిమాత్రం కానిస్టేబుల్ ఎవ్వరూ రాలేదని అంటున్నారు.

—— -మా గూ.వి.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

70 రోజులు సంపూర్ణ ఉత్తరదేశ, కాశీ, బదరీ, కేదారనాథ్, కాశ్మీరు, నేపాల్, పంచద్వారక యాత్రలకు

2-5-68 తేదీ నెల్లూరునుండి స్పెషల్

క్యారేజీలు బయలుదేరును.

1-వ తరగతి టిక్కెట్టు బరువు, కాశ్మీరు బస్సుదార్జీలు, భోజనంతో సహా రూ. 1250/- లు.

3-వ తరగతి టిక్కెట్టు బరువు, కాశ్మీరు బస్సుదార్జీలు, భోజనంతో సహా రూ. 625/- లు.

సీటు 1-కి 50 రూపాయలుపంపిన సీట్లు రిజర్వుచేసి వుంచెదము.

—— పూర్తి వివరములకు ——

కె. కన్నయ్య,

అధ్యక్షులు, శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్ సర్వీసు,

దాదివారివీధి - నెల్లూరు.

జ్యోతి పిక్టోరియల్
డిక్షనరీ
ఇంగ్లీషు-ఇంగ్లీషు-తెలుగు
ఆంగ్ల శబ్దోచ్చారణ యివ్వబడినది. కఠినపదములు సులభముగా తెలుసుకొనుటకు విద్యార్థులకు ఈ డిక్షనరీ యెంతయో వుపయోగపడును. —వెల 4-25
ఎ. యల్. రెడ్డి అండ్ కో.,
వట్టినూరు, నెల్లూరు.

శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం — నెల్లూరు
పరీక్షలకు తరిఫీదు
శ్రీ కస్తూరిదేవి ఇండస్ట్రియల్ స్కూలు నందు 1-4-68 నుండి ఈ క్రింది కోర్సులలో వ్రాయివేటుగా పరీక్షకు పోవుటకు తరిఫీదు యివ్వబడును.
1. ఎస్.ఎస్.ఎల్.సి లేక మెట్రిక్కులేషన్.
2. ఇ. ఎస్. ఎస్ ఎల్. సి.(8-వతరగతి).
3. కుట్టువని.
4 బుక్ బయిండింగ్
వివరములు స్కూలు ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.
—ప్రొ. వసుంధర,
గౌ॥ సూపరింటెండెంట్.

రాజమండ్రి
ప్రిన్సిపల్ డి॥ ముం॥ కోర్టులో
O. P. No. 26 of 1968.
మేడిశెట్టి ఆదెమ్మ —పిటీషనరు.
(1) వుత్సల కామరాజు (2) కూను నూరయ్యమ్మ (3) అడబాల భీమయ్య
... —రెస్పాండెంట్లు.
తూర్పు గోదావరి జిల్లాకోర్టులో O.P. నెం. 48 అఫ్ 49 రులో రేటు మేడిశెట్టి చంద్రమ్మపేరను డిపాజిట్టుగానున్న సొమ్ము రూ. 2235-59 పైనలకు యీ పిటీషనరు పేరను స్పెషల్ సర్టిఫికెట్టు యిప్పించమని పిటిషన్ దాఖలు చేసినది. సదరు పిటిషన్ 6-4-68 తేదికి వాయిదా అయియున్నది. యిందుకుగల అక్షేపణలు పై తేదిన పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై చెప్పుకోవలయును.
—పుట్రేవు సూర్యనారాయణమూర్తి,
పిటిషనరు అడ్వకేటు.

బాపట్ల సబు కోర్టులో
O. S. 21 of 67 E. P. 122 of 67
వకలా రత్తయ్య —వాది
1. గుద్దంటి వెంకటేశ్వర్లు
2. యీ రామనుబ్బయ్య } —ప్రతివాదులు.
గుంటూరు డి॥ చిలకలూరుపేట సబు డివిజనులో చేరిన పాలపర్రు గ్రామంలోని ప్రతివాదుల కాలాకు చేలంకావలసిన అస్తి వివరం:- భాశీస్థలముకు హద్దులు:- [తూ] దోగిపర్తి వీరయ్య, యీ. సుబ్బయ్య. [ద] బజారు, [వ] బజారు, [వు] గోలి వెంకటేశ్వర్లు స్థలం - గోడహద్దు. యీ హద్దుల మధ్య మహారు యు 0-02 సెంట్లు స్థలం. చేలంవాయిదా 1-4-68 తేది.
వాది కిమ్మతు: రూ 200/-లు.
—కె. ఎస్. వి. సుబ్బారావు,
వాది అడ్వకేటు.

తిరుపతి ప్రి॥ డి॥ ముం॥ కోర్టులో
O. S. No. 371 of 1967.
తిరుపతి ముసిసాలిటీ —వాది.
(1) రామసింగు
(2) విజయసింగు } —ప్రతివాదులు.
పై నెంబరు దావాలో ప్రతివాదులు పై కోర్టుకు హాజరు అగుటకుగాను 10-4-68 తేది పగలు 11 గంటకు పై కోర్టునహాజరై అక్షేపణలున్న తెలుపుకోవలయును.
—ఎ. కన్నయ్య—వాదిఅడ్వకేటు.

ఇరువురు 'పద్మశ్రీ' లను సన్మానించాలనుకుంటే....

హైదరాబాదునుండి నాగేశ్వరరావు రాగలిగారుగాని మద్రాసులోవున్న రామారావుకు తీరిక దొరకలేదు!

*** మా మద్రాసు సినీవిలేఖరి ***

మద్రాసు ఫిలిం వ్రతికా రచయితల సమాఖ్య (మద్రాసు ఫిలిం జర్నలిస్టు ప్రెటర్నిటీ) మార్చి 17 తేది ఆదివారం రాత్రి రాయపేట ఉడ్‌లాండ్స్‌లో శ్రీ అక్కినేని నాగేశ్వరరావును 'పద్మశ్రీ'గా అభినందించడానికి సమావేశమైంది. తెలుగు మహా నటులు యిద్దరికీ ఒకేసారి 'పద్మశ్రీ' గౌరవాలు దక్కడం జరగినా, వ్రతికా రచయితలు సన్మానించడం యిదే! ఇద్దరికీ ఒకేసారి సన్మానం జరిపి, అభినందించాలని ఫిలిం జర్నలిస్టులు ప్రయత్నించడం జరిగింది. కాని హైదరాబాదునుండి శ్రీ నాగేశ్వరరావు మద్రాసు రాగలిగారుగాని, మద్రాసులోవున్న శ్రీ రామారావుకు రెండు గంటలపాటు తీరిక దొరకలేదు. ఆ రాజకీయాలు మనకు అప్రస్తుతం.

ఈ సన్మానం ప్రముఖకవి, విమర్శకులు అయిన విద్వాన్ విశ్వం (ఆంధ్ర పత్రిక వారపత్రిక) గారి అధ్యక్షతన జరిగింది. తెలుగు, తమిళ, ఆంగ్ల, కన్నడ, మళయాళ సినీ వ్రతికా ప్రతినిధులు పాల్గొన యీ సభలో శ్రీ విద్వాన్ విశ్వం గారు యిలా ప్రసంగించారు:

"కవులు, రచయితలు, కళాకారులు అందరూ ఒకే కుటుంబానికిచెందినవారైనా రంగంలో వేరుకావడంతో వేరైనారు. వేరైనా వ్యక్తిగతంగా ప్రేమలు, అభిమానాలు పెంపొందించుకుంటున్నారు. ఇది జగద్విదితం. ప్రజల అభిమానం సంపాదించుకున్న కళాకారుడే రాణిస్తాడు. అభిమానం సంపాదించుకొనడం దాలదు, దానిని నిలుపుకోవాలి. దాలామంది ప్రజాభిమానాన్ని అల్పకాలం నిలుపుకోలేరు. ఒక పద్యం రాసినవాడు, ఒక పుస్తకం రాసినవాడు, ఓ ముప్పయియేళ్లతర్వాత బ్రతికి వుంటాడు. కళాకారుడు అలాకాదు. దిన దినాభివృద్ధిచెందుతూ, ప్రజలకు అతి చేరువైనవాడు శ్రీ నాగేశ్వరరావుగారు. జనం అభిమానం, ప్రేమ సంపాదించుకున్నాడు.

"ప్రజల అభిప్రాయాలు విమర్శలు ఆధారంగా తనను తీర్చిదిద్దుకున్నారు. ఈయన తన నైపుణ్యం ప్రదర్శిస్తూ, మొదటినుండి ఒకేరీతిగా, ఆంధ్రలో తన వ్యక్తిగత స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

"ప్రభుత్వం అప్పుడప్పుడు పొరపాట్లు చేస్తుంది. అలాటి పొరపాటే శ్రీ నాగేశ్వరరావుకు పద్మశ్రీ యివ్వడం. పొరపాటున ప్రభుత్వం ఒక మంచిపని చేస్తే ఆశ్చర్యంగావుంటుంది. నేడు రాజకీయాలు కళలు కలగావులగం అయిపోతున్నాయి. ఒకప్పుడు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారికి 'భారత రత్న' యివ్వాలనుకున్నాం గాని కేంద్రం వదనీయలేదు. ప్రభుత్వం 'భారత రత్న' యిచ్చినా, లేకున్నా ఆయన భారత రత్నమే. కనుక ప్రజాభిమానం ముఖ్యం. పొరపాటుగానైనా ప్రభుత్వం అర్హులైనవారిని గుర్తించడం, సత్కరించడం ప్రశంసార్హం. వ్యక్తికి సహజమైన గౌరవాలు, విడుదులు ప్రజల గుర్తింపు. దానిని ప్రభుత్వంగూడా గమనించినందుకు నిదర్శనమే యీ పద్మశ్రీ. అది ఒక సంకేతం.

"జర్నలిస్టులకు దగ్గరివాడుగా శ్రీ నాగేశ్వరరావు అందరి అభిమానంపొందారు."

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు తన సమాధానంలో యిలా చెప్పారు:

"పెళ్ళి అయి దాలాకాలమైనా, సినిమా పెళ్ళిళ్ళ వందల్లో జరిగినా, నన్ను అమితంగా పొగిడి, కాస్త యిబ్బంది పెట్టేశారు మీరంతా. వ్రతికా రచయితలతో నాకున్న మైత్రి దాలా నన్ను హితమైంది. మా యింటిలో ముద్దులాడుకున్నట్లు కబుర్లు చెప్పుకుంటాం. నన్ను ఎన్ని తిట్టినా-నిజంగా ఎక్కువగా తిట్టింది వ్రతికలే-నాగేశ్వరరావు వ్రతికలకు మిత్రుడే అని మీరంతా ఏకగ్రీవంగా అనడం నాకు 'పట్టం'. పద్మశ్రీకన్న అదే నాకు విలువైనది. ఎంతగా తిట్టినా స్పోర్టివ్‌గా తీసుకుంటానంటారు-అది గర్వకారణం.

"నాపైన ఇంత అభిమానం ప్రదర్శించింది మక్కువ చూపడంవల్ల, ఇతరులవద్ద మీకు ఈ అభిమానం, ఆత్మీయత కొరవడుతున్నాయనిపిస్తుంది. ఇంత అనుభూతి యితరబోట్ల పొందలేకపోతున్నాను. బనా మిగతావారి గొడవ నాకెందుకు-నా గొడవకొస్తాను:

"ఈ సన్మానం వ్రతికా రచయితలు జరపడం నాకెంతో ఆనందంగావుంది. ఉన్నది వందమందేకావచ్చు. వేసిందొక్క దండేకావచ్చు. కానీ యిందరి హృదయాలకు నేను నన్నిహితుణ్ని. నా ఎత్తు దండ వేశారా, ఎన్ని దండలు వేశారు అని నేను చూడను. నేనుఅలాటివాణ్ని కాను. నాగేశ్వరరావుకు సన్నానాలమోజు ఎక్కువ అంటారు. అన్ని సన్మానాలకు దీనికీ తేడావుంది. ఇక్కడ మందిబలంలేదు. హృదయబలం వున్నది, నైర్మల్యం వున్నది.

"మీరు పెద్ద డబ్బుగలవారుకారు. నేను ఒక వ్యక్తి నిరుపేదనే. డబ్బులేనితనం, పేదతనం నాకు తెలుసు. తినడానికిలేని రోజులు నాకు జ్ఞాపకం. ఈనాడు డబ్బు వున్నా, తినలేనిదౌర్భాగ్యం. అది ప్రమాదకరమైనది!!

"24 ఏళ్ళుగా రంగంలో నిలబడ్డాను. యీనాడు నాపై నేనే 144 సెక్షన్ విధించుకున్నాను. మనవారిలో లౌక్యం ఎక్కువ. అది మనసులో పాతుకుపోతుంది. మెంటల్ అడల్టరేషన్ పెరిగింది. తిట్టేవాడేరకమైన మిత్రుడు. అభిమానం ప్రేమలేకపోతే ఎవరూ తిట్టరు. కేవలం పొగడ్తలు మనిషిని సంఘానికి, బాధ్యతలకు దూరం చేస్తాయి. 24 సంవత్సరాలలో వ్రతికలు నాకు దూరం అయినా, నేను దూరం కాలేదు. విమర్శ అవసరమే. విమర్శలేనిదే పార్లమెంటూలేదు, అసెంబ్లీ లేదు. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు గారు యీ 24 ఏళ్ళలో నా చిత్రాలు అన్నిచూచి, ఒక్కదానిలోనైనా నీవు బాగా నటించావని అనలేదు. అంటే నాపై అభిమానంలేదనికాదు- కుర్రాణ్ని పొగడడం ఎందుకులెమ్మని.

"స్వీయలోపంబు తెరుగుట గొప్పతెగ్గె అన్నాడు గాలిబ్ కవి. పద్మశ్రీలొస్తాయని ఎవరూ బాగా నటించరు. తృప్తికోసం నటిస్తారు.

"హైదరాబాదులో పద్మభూషణ్ శ్రీ

— కొరవ 7 వ పేజీలో

' మంచికుటుంబం '

ప్రశ్నోత్తరావళి

ఎం. లలిత విడవలూరు
ప్ర: జ్యోతిలక్ష్మి ఎందరి మనసులలో తాండవించుకున్నది! మా కా అదృష్టం...
జ: పద్దు బ్రదర్. సారీ, సిస్టర్.

చిట్టిమూరు వెంకటేశ్వరరాజు
ప్ర: 'అదృష్టం' గురించి దాలామంది నమ్ముతున్నారు. నేను నమ్మకాలకున్నాను.
జ: మీ అరచేయి ముద్దలు తీసి పంపండి మీ అదృష్టం ఏమిటో చూచి, ఎప్పటి నుండి మీరు నమ్ముతారో నేను చెబుతాను.

పి. కె. మూర్తి కొరుటూరు
ప్ర: ప్రేమించిన స్త్రీని మరువలేకున్నాను, ఎలా సాధ్యం?
జ: ఇటీవల వస్తున్న సినీమాలలో సెక్సుతారల విన్యాసాలు చూస్తున్నా ఇంకా మీలో ప్రేమ చచ్చిపోలేదా? శ్రీ అంటేనే 'అనహ్యం' కలిగించే సినిమాలు వస్తున్నాయిగా.

కె. పోలిరాజు కావలి
ప్ర: మీరు ప్రేమించి పెండ్లాడారా, పెండ్లాడి ప్రేమించిదారా?
జ: ఆ ప్రశ్న నాకెప్పుడూ ఎదురుకాలేదు. దాంపత్యంలో అనురాగం ముఖ్యం-

పి. జి. పాల్ పి. పల్లి
ప్ర: వాణిశ్రీ ఎంతవరకు చదువుకున్నది?
జ: పెద్దగా చదువులేదు.

సముద్రాల అస్తమయం

కవిగా, రచయితగా దాదాపు పాతికేళ్లపాటు తెలుగు చిత్రరంగాన్ని వీలిన శ్రీ సముద్రాల రాఘవాచారి దివంగతులైనారు. పాటలలో, సంభాషణలలో- ముఖ్యంగా పౌరాణిక చిత్రాలలో- సముద్రాల కలం సాహిత్యాన్ని చిందించింది; ప్రేక్షకులచేత అమృతం తాగించింది. సముద్రాల 200 చిత్రాలకు పైగా వ్రాశారు. ప్రపంచ చలన చిత్రరంగంలో ఇన్ని చిత్రాలకు రచయితగావున్న ఏకైకవ్యక్తి శ్రీ సముద్రాల.

సముద్రాల మరణం - నిజంగా -తెలుగు చిత్రరంగానికీరని లోటు. ఆ మహారచయితకిదే మా శ్రద్ధాంజలి.

ఎన్. కృష్ణమూర్తి చిరమన
ప్ర: స్త్రీ అలంకారం అందం కోసమా, ఆకర్షణ కోసమా?
జ: నగ్నతకోసం - నమాజంలో స్థానం కోసం.

ఎ. సుబ్బారావు కావలి
ప్ర: నేనొక మనిషిని చూదాను, మీరేమి ఆలోచిస్తున్నా, అతను చెప్పగలడు. మీ వ్యాఖ్య?
జ: అసంభవం. నా ఆలోచన అతను గ్రహించలేడు. ఎదురుగావున్న మనిషి భావాలు మాత్రమే చదవగలడు. అదే 'థాట్ రీడింగ్'.... సాధ్యమే.

వి. ప్రభాకర్ నెల్లూరు
ప్ర: హిందీపీల్మలో సంగీత దర్శకులకు పద్మశ్రీ విద్వాన్; తెలుగులో ఇవ్వలేదు.
జ: హిందీలో పటుల తర్వాత, అంతస్థాయికలవారు సంగీతదర్శకులు. తెలుగులో అలాకాదు.

— —

ప్రశ్నలు పంపవలసిన చిరునామా
★
Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.
దయచేసి ఆంధ్రను ఇంగ్లీషులో వ్రాయి ప్రార్థన
*ప్రశ్నలను నెల్లూరుకుపంపరాదు.

లోకవృత్తం

(3వ పేజీ కొరవ)

విద్యార్థులు, రచయితల ప్రోత్సాహంతో ప్రదర్శనాలు జరిపినారు. మనదేశంలో అట్టి ప్రదర్శనలు ఇటీవల ఎట్లా పరిణమిస్తున్నాయో ఆ సీమలోనూ ఆ ప్రదర్శనలూ విధంగానే తయారైనవి. వాటిలో పాల్గొన్నవారిని ఆ సీమలోని అధికార్లు వర్ణించినవైనం విందాం: 'రౌడీలు, వనివరిగా దొరకనివారు, అక్కడినుంచి ఇక్కడనుంచీ పోగైనవారు!' ఆ దేశంలో ఇన్నాళ్ళు కమ్యూనిజం పాలించినా, ఇట్టివారికి కొదువలేదన్నమాట!

ఆ ప్రదర్శకులు వేసిన కేకలు: స్వేచ్ఛ ప్రజాస్వామికం.

ఈ అల్లరికి మూలం? గతశతాబ్దంలో రష్యాకు విరుద్ధంగా ఒక రచయిత ఒక నాటకం వ్రాశాడు. ఇప్పుడు దానిని అడినారు. అక్కడేవణ వచ్చింది. అందుకు ఐవాలు ఈ ప్రదర్శనలు; అటుతర్వాత పోలీసు-మిలిటరీ బృందాలకు యువజన బృందాలకూ మధ్య పోరు!

ఆ వాటి రష్యా చక్రవర్తులది. నేటి రష్యా కమ్యూనిస్టులది. ఐనా, పోలాండ్ వంటి సీమలలో రష్యాపై ద్వేషం పోలేదు. తూర్పుయూరప్ సీమలన్నింటిలో రష్యా మీద ఈ దుర్భావన వున్నది.

రుమేనియా రష్యానెదిరించి ఐండా ఎగరవేయడానికి ఈ భావనే కారణం కావచ్చును.

, , ,

చెకోస్లోవేకియా (చెకోస్లావేకియా) లో గడబిడకు హేతువు అధికారవాంఛ. ఇప్పుడు పదవిలోవుండే పెద్దసైన్యాన్ని లోగట్టుకుని తానే అధికారంలో వుండవలెనని కోరినాడు. ఇతడికంటె సౌమ్యుడు మరొకడు ఆ పదవిలోకివస్తే బాగా వుండుననే అభిప్రాయం దేశంలోని పెద్దలలో, పిన్నలలో వెల్లడియైనది. దివరకు ఆ పెద్ద దిగిపోతున్నాడని విసికిడి. అతడి రాజీనామా నంగీకరించకుండా, అతణ్ణి దించినట్లు ప్రకటించ వలెనని అతడి విరోధుల వాంఛ.

, , ,

ఇండియా (మనదేశం) లో అంతకల్లోలం జరిగిన పశ్చిమ బంగాళంలో కూడా పార్టీలన్నీ కలిసి ఎన్నికలేదీ నిర్ణయించడానికి సాయపడుతున్నది.

కమ్యూనిజంలోని సీమలు నడవడిలో మనకు నేర్పించవలసి వున్నవా, మనం వాటికి నేర్పించవలసి వున్నామా?

స్వేచ్ఛకై ఆ సీమలలో తపించిపోతున్నారు. మనకువున్న స్వేచ్ఛను మనం ఎంతచక్కగా వినియోగం చేసుకోవలెనో అంత చక్కగా చేసుకోలేకుండా పోతున్నాం.

మానవునికి ముక్తిమార్గాలను చూపడంలో తర-తమ భేదాలతో ఇజములు ఉపయోగపడవచ్చును. కాని అతడి నడవడిని దిద్దడానికీ, అతడికి ముక్తిమార్గాన్ని చూపడానికీ వీటికి శక్తిలేదు.

ముక్తిమార్గానికై పిదో ఒక ఇజం వుంటూనేవుంటుంది. అదే సర్వస్వమనీ, అన్ని జాడ్యాలకు అదే మందనీ భావించి అంతర్యుద్ధాలకు దిగడం సరియైనపద్ధతి కాదు.

, , ,

అమెరికాలో అధ్యక్షుడికి చాలా అధికారం వున్నది. వీత్నాంయుద్ధాన్నిగూర్చి సంతృప్తికరంగా తెలియజేయకపోతే, అతడు వ్యతిపాదించే ఆర్థిక శాసనావళిని ఆమోదించేదిలేదని ఆ సీసు పార్లమెంట్‌లో తిరుగుబాటువచ్చింది.

అది ప్రజాస్వామికలక్షణం. జాన్సన్ నీతి నచ్చకపోతే రాబోవు ఎన్నికలలో అతడికి పాఠం నేర్పిస్తారు.

ఈ సీమలోని సిగ్గోనమన్య అమెరికన్లకు ప్రతిష్ఠను చేకూర్చేవికాదు. వీత్నాం సమస్య గడిచిదలో పడింది. ఐనా, వీటన్నిటిపైనా అభిప్రాయ ప్రకటనకు, ప్రదర్శనలకు స్వేచ్ఛవున్నది.

స్వేచ్ఛకోసం తపించే జనం అక్కడ లేరు! ఈ స్వేచ్ఛ తమకు బాధాకరమనే వారూ లేరు. అంతటి స్వేచ్ఛతో కూడా తృప్తిపొందని భావుకులు కొందరున్నారు.

, , ,

దీనంతటి భావమేమి?

దేశంలో మార్క్సిస్టులను మించిన దూర్తులు వలుకుబడిగలిగి సంచరిస్తున్నారు. యువజన మండలిలో దొరబడుతున్నారు.

ఈ ప్రమాదం నుంచి కనీసం మన సరిహద్దు రాష్ట్రాలను నలుగురు కలిసి రక్షించవద్దా?

వివేకంతో ప్రథమంగా పంజాబును కట్టుదిట్టం చేసుకోవచ్చును, పిమ్మట ఆ స్థానమును, ఆ పిమ్మట బంగాళాన్ని చక్కబరచవచ్చును.

, , ,

అది ఏ విధంగా అంటారా?

బంగాళంలో కమ్యూనిస్టేతర పక్షాలతో కలియడానికి కాంగ్రెస్ సిద్ధపడుతున్నపుడు, గుర్నాంసింగ్ ప్రభుత్వాన్ని నడవనిస్తే అతడే దేశానికి వనికిరానివారిని వీరిపారేసి, రమారమి కాంగ్రెస్‌పార్టీ వద్దకి సమానంగా వస్తాడు. పంజాబ్‌లో పోటీ అనవసరం.

బంగాళంలో కాంగ్రెస్ చెడిపోయింది. దానితో ఎవరు కలిసినా ఏమికాదు. ఎదలివక్షం ఇక పాలించలేదు. శాశ్వతంగా ప్రెసిడెంట్ పాలన దానికి ప్రసాదించడమే తరువాయి. గట్టిగా ప్రెసిడెంట్ పాలన జరిగితే ప్రజలు కొన్నాళ్ళు సుఖపడతారు. ప్రస్తుతం ఆ ప్రదేశ్ పరిస్థితిని అవలోకించిన విజ్ఞుల అభిప్రాయంలో అది ప్రగతిమార్గాన వున్నది- ఆర్థిక స్థితిలో. శాంతివుంటే, అది ఇంకా ముందుకు పోతుంది.

మైదానాలలో విద్రోహులను నిర్దాక్షిణ్యంగా అణచి, దేశాభిమానంగల పార్టీలన్నీ కలిసి పీర్పరచగల ప్రభుత్వం ఆ స్థానంలో రావడానికి ప్రయత్నం జేయడం ఎంతైనా అవసరం.

నిర్దాక్షిణ్యంగా అలోచిస్తే, పరిష్కార మార్గాలు దొరకకపోవు. నిరర్థకమైన ఎన్నికల పోటీలలోపడి చెడిపోవడం మంచిదిగాదు. ఎన్నికలంటే విప్లవం రాదని నాగ్జాల్‌బారీ బృందం ఎన్నికలను బిరోధిస్తున్నది. మేమనేదేమంటే మొదట ఆ బృందాన్ని బట్టబయలుజేసి దాని ప్రభావంలోకి యువజనులు పోకుండా చేయడం దేశాభిమానుల కర్తవ్యం. అందుకై ఎన్నికలు కట్టిపెట్టండి లేదా ఎన్నికలలో నత్పలితం వచ్చే కృషిజేయండి.

దేశమనేది వుంటే పార్టీలు; ప్రజాస్వామికం. అదే భంగపడి పోతూవుంటే, గమనించకుండా, కాలక్షేపం చేయడం అపాయకరం.

——

ఎమ్మిగనూరు (కర్నూలుజిల్లా) రిక్రియేషన్ క్లబ్ వారి గెస్ట్‌హౌస్‌కు పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ శివకుమారలాల్ గత 23 తేది ప్రవేశోత్సవం జరిపారు. పద్మశ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షతవహించారు. పంచాయతీనమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రమణ అతిథులకు స్వాగతంచెప్పగా; క్లబ్బు గౌరవకార్యదర్శి శ్రీ ఎం. ఎల్. హంపయ్య పోలీస్ కుటుంబ సంక్షేమనిధికి రూ. 10,000 ల చెక్కును శ్రీ శివకుమారలాల్‌కు అందజేశారు. లోగడ ఈ క్లబ్బు పైనిధికి 8 వేల రూపాయలు విరాళమిచ్చివున్నది. ప్రవేశోత్సవఫలకం ముందువున్న శివకుమారలాల్, ఎన్. టి. రామారావు, హంపయ్య ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

దీని వలన మనకు తెలిసినదేమనగా' ఇజం ముక్తిమార్గమనిగాని, ఒక ఇజమును ద్వేషించడమే సన్మార్గమని మనం భావించరాదు. తిట్లకు అంతేలేదు. మనం మొదలు పెడితే మనకు తిరిగివచ్చేవి ఎక్కువ! అనుభవం మీద తిట్ల నివుణులకు ఈ సంగతి తెలియరాలేదా?

, , ,

రొడీసియా ప్రపంచాన్ని లక్ష్యంచేయక మరికొందరు దేశభక్తులను ఉరికంబానికి పంపినది. పోప్, ప్రపంచసంస్థ కార్యదర్శి మొదలగు ప్రముఖులు వద్దన్నా వినలేదు.

విల్సన్ చేయలేనివని ఈ ఉరికంబాలే చెప్తవి!

——

వారం.....వారం

(3-వ పేజీ కొరవ)

అర్గనైజ్ చేస్తున్నారు. విల్లంబులతో ప్రదర్శనలు జరుగుతున్నది. భారత పాలక వర్గానికి ప్రథమ ఏజన్సీ కాంగ్రెస-రెండవ ఏజన్సీ మార్క్సిస్టుపార్టీ అని నాగ్జాల్‌బారీ వర్గం ప్రచారం చేస్తున్నది. 'దేశవ్రతి' అనే దినపత్రికలో ఆ విధంగా సంపాదకీయాలు వ్రాశారు.

ఈ వర్గం కేరళలో మార్క్సిస్టు పార్టీని దుయ్యపట్టుతున్నది. నాలగైదు రకాలుగా, సంఘాలుగా అవతరించి వీరు ఆ పార్టీ నాయకులను బాధిస్తున్నారు. ఆ పార్టీ వనికిరాదని విడిదిపెట్టినట్లు అనేకమంది ప్రకటించారని రైట్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటిస్తున్నది.

తమిళనాడులో నాగ్జాల్‌బారీవర్గం గట్టిపడుతున్నది. రామమూర్తి - రణదివే గ్రూప్ దాంగేబృందం వలెనే సంచరిస్తున్నది గనక దానిని ఖండిస్తున్నది.

చిత్రజగత్

(6 వ పేజీ కొరవ)

మా మిడిపూడి వెంకటరంగయ్యగారికి, నాకు సన్మానం జరిగింది. వారిని వేదిక మీదనే అడిగాను 'వర్మశ్రీ' అంటే ఏమిటని? ఏమోనాయనా అవడం తెలుగు నిఘంటువల్లోలేదు. అర్థం సమంగావున్నట్లు తోచదు అన్నారు.

''ఈమధ్యదాలా సెక్సుపిక్చర్స్ వస్తున్నవట; నేనైతే చూడలేదు. అలాటివాటిని అరికట్టను ఒక 'కాంపైన్' జరగాలి. వల్గారిటీ వున్న పిక్చర్‌ను ప్రోత్సాహించకూడదు. అలాటి అశయంలో, నష్టంవచ్చినా భరించి ఏడాదికో ప్రయోగాత్మకచిత్రం తయారుచేయాలని చక్రవర్తి చిత్రపారంభించాంనేనూ అదుర్తి కలిసి. 'నుడినుండాలు' మీరంతా అభిమానించాలి. నా వరకు నేను అనన్యమైన చిత్రాలలో నటించను. చిత్రాల స్థాయి పెరగడానికి మరీ కృషిచేస్తాను.''

సభారంభంలో శ్రీ గిడుగు రామారావు (సినీ అడ్వాన్స్) అధ్యక్షులు, ప్రధాన అతిథిని సభకు పరిచయం చేశారు. శ్రీ కె. కె. శర్మ (కాగడా) సన్మానపత్రం చదివి సమర్పించారు. అపైన శ్రీయుతులు ఇంటూరి వెంకటేశ్వరరావు, వాసు (ముదీల్యాండ్), శ్రీ లింగమూర్తి, రామచంద్ర (పిలింఫేర్), శ్రీనివాసన్, వణ్ణుగం, వెంకట్ (ఆంధ్రప్రభ పిక్చర్), గోపేటి, కావుగంటి రమణారావు ప్రభృతులు మాట్లాడారు.

సభకు విచ్చేసినవారిలో డైరెక్టరు పి. మధుసూదనరావు; రచయితలు, కవులు, శ్రీ చెర్వు అంబటేయశాస్త్రి. కార్యదర్శి, పి. పి. జి., బొమ్మకంటి సుబ్బారావు, ద్రోణంరాజు కృష్ణమోహన్, పి. కనకాంబరరాజు, గౌతమ్, మధుమూర్తి, కొలను బ్రహ్మానందరావు ప్రభృతులు వున్నారు.

అభినందన సమావేశం తర్వాత విందు జరిగింది.

——

ఇల్లు అమ్మబడును

నెల్లూరు చిన్నబజారు కూరగాయలమార్కెట్టునకు దిక్కులిదగ్గరగా, కామాటిపిడి మొగుదల నె. 19/92 రుగల దిగువలాదు 12 అంకణములు, పైదిద్దెలాదు 5 అంకణములు, సిమెంటురేకవసారాలు 4 అంకణములు, కరెంటు, కొళాయివసతులుకలిగిన యిల్లు విక్రయించబడును - వివరాలకు:-

కె. శ్రీనివాసులు,
న్యూసుమార్టు, Opp. కోమలాలాస్,
నెల్లూరు.

నెల్లూరు జిల్లాపరిషత్‌వారి
ప్రకటన

★ ★ ★

1968-69 సంవత్సరమునకు నెల్లూరు నువాలో నడువబడు కుట్టుమిషన్ సెంటరులో స్త్రీలకు ట్రైనింగు యిచ్చుటకు దరఖాస్తులు 3-4-68 తేదిలోగా దాఖలు చేసుకోవలసినదిగా జిల్లాపరిషత్ కోరుచున్నది. సదరు ట్రైనింగులో చేరుటకు షెడ్యూలుకులములు మరియు ఆర్థికముగా వెనుకబడిన కులములై 1-4-68 తేదికి వయస్సు 18 సంవత్సరములు పూర్తిఅయి కనీసము 5-వ తరగతి వుత్తీర్ణులై యుండవలయును. అభ్యర్థులు తమ ఫోటోలను పాస్‌పోర్టుసైజులోతీసి దరఖాస్తు పారములతో జతపరచి పంపవలయును. ఆమోదింపబడిన అభ్యర్థులు గర్హితమైన శిక్షణ పొందవలయును. శిక్షణపొందు అభ్యర్థులకొక్కొక్కరికి నెల 1-కి రూ. 25/- లు దొవ్వున స్టయిఫండ్ ఇవ్వబడును. దరఖాస్తులు తెల్లకాగితములపై ఈ క్రింది వివరములతో జిల్లా సోషల్‌వెల్‌ఫేర్ ఆఫీసరుగారికి పై చెప్పబడిన తేదీలోపల పంపుకొనవలయును.

(1) దరఖాస్తుదారుని పేరు.
(2) తండ్రి లేక భర్తపేరు (ఉన్నయెడల)
(3) పోషకునిపేరు జతవృత్తి.
(4) ప్రస్తుత చిరునామా.
(5) శాశ్వత చిరునామా.
(6) పుట్టినతేదీ మరియు వయస్సు.
(7) విద్యార్హతలు.
(8) కులము.

ఇంటర్వ్యూలకు పిలువబడు దరఖాస్తుదారులు తమ స్వంతఖర్చులతో జిల్లాసోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగారి కార్యాలయమునకు హాజరుకావలయును. దరఖాస్తు పారములతో గజిటెడ్ ఆఫీసరువారి యొద్దనుండి పొందిన కులముయొక్క నర్టిఫికేటు, వారు చదివిన స్కూలుహెడ్మాస్టరువారి యొద్దనుండి పొందిన విద్యార్హత మరియు పుట్టిన తేదీ సర్టిఫికేట్లు సకాలమున జతపరచి పంపవలయును.

యం. బి. సుందరరావు,
జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు-నెల్లూరు.

శ్రీ సాయిబాబా
రేడియో ఎలక్ట్రికల్ వర్క్సు
(కో-ఆపరేట్యూ కన్సూమర్సుస్టోరు ఎదురుగా)
స్టోనహౌసుపేట — నెల్లూరు-2.
ఇచ్చట రేడియోలు - ఎలక్ట్రిక్ మోటార్లు - వైండింగ్
మంచి నిపుణులచే బాగుచేసి సకాలములో యివ్వబడును.

ఉచ్చిరెడ్డిపాలెం పంచాయతీవారి
ప్రకటన

ఉచ్చిరెడ్డిపాలెం పంచాయతీలో ఈ దిగువ నుదహరింపబడిన పనికి సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టుదారుల వద్దనుండి 25-3-68 తేది సాయంత్రం 4 గంటల లోపల తీసుకొనబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

పని యొక్క పేరు	ఎస్టిమేటు	ధరావత్తు
బందిలిదొడ్డి వ్యవహారిగోడలు, షెడ్డు నిర్మాణము	రూ. 3150/-	రూ. 160/-

—యజా. రాధాకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రైతు లోకం

* ధాన్యం లెవీ: శాసనసభ్యుల విజ్ఞప్తి
* స్ప్రేయర్లు గుంటూరుకు తరలింపు- శ్రీనివాసులురెడ్డి ఆందోళన
* కొత్తగాదిగిన అభ్యుదయ రైతు శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి
* ఐ. ఆర్. 5-విత్తనాలు దొరుకుచోటు
* రూ 50 లతో కలుపుతీసే సాధనం
* ఎక్కువపంటనిచ్చే కొత్త టొమేటో

లెవీధాన్యం- శాసనసభ్యుల విజ్ఞప్తి

శాసనసభ్యులు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి, శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి గారలు రైతులకు ఈ విధంగా విజ్ఞప్తి జేస్తున్నారు.

"ధాన్యం లెవీకి సంబంధించి రైతుల సౌకర్యంకోసం ఫిర్కాలో వీ ఏజంటుకైనా యిచ్చే ఏర్పాటును, ప్రభుత్వంతో - జిల్లా కలెక్టరు తదితర అధికార్లతో పలుసార్లు చర్చించి, వారినొప్పించి ఎట్టనో సాధించగలిగాము. మన కోర్కెను మన్నించి వారు ఆ సౌకర్యంకలిగించినప్పుడు, దానిని విజయవంతంగా నెరవేర్చడం మన బాధ్యతైవున్నది. కాని కొందరు రైతులు లెవీధాన్యం ఇవ్వడంలేదని, సతాయిస్తున్నారని అధికార్లవల్ల తెలుస్తున్నది. ఇది వుచితంకాదు. ఎవరివంతువారు, తమంతటతాముగా లెవీధాన్యంయిచ్చి, అధికార్ల అసంతృప్తికిఆస్కారంలేకుండాచేసి, మేము మరొకసారి రైతులపక్షంగా ప్రభుత్వం వద్దకు, అధికార్లవద్దకు ధైర్యంగాపోయి చెప్పుకునే అవకాశం కల్పించవలసిందిగా విజ్ఞప్తి జేస్తున్నాము".

రైతాంగం శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడగలరని ఆశిస్తాము.

స్ప్రేయర్లను తరలించడం అన్యాయం!

కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి రైతు సమస్యల విషయంలో వుత్సాహంగా శ్రద్ధాసక్తులు కనపరచే కొద్దిమంది యువకుల్లో ఒకరు. లెవీ విషయంలో, దొంగసంబర్ధ ధర విషయంలో, ఇంకా అనేకవిషయాల్లో లోగడ కృషిజేసి వున్నారు. ఇప్పుడు నాణ్యతైన మొలగొలుకును రెండవ తరగతి క్రింద చేర్చడం అన్యాయమని, దానికి- బి.కె.ఎం. వంటి తక్కువరకాలకు ఒకేధర నిర్ణయించడం మరీ అన్యాయమని, మొలగొలుకును మొదటి తరగతిలో చేర్చాలని శాసనసభ్యులద్వారా ఆందోళన ప్రారంభించారు. మంచి సమస్యనే చేపట్టారు.

ప్రస్తుతం నెల్లూరు జిల్లాలోవున్న స్ప్రేయర్లు వగైరాలన్నీ గుంటూరుకు తరలించారని, అసలు యిక్కడ కండిషన్లో వున్నవే కొద్దిమంది, నెల్లూరు - కోవూరు తాలూకాలలో ప్రస్తుతం 30, 40 వేల ఎకరాలు కేనర్లు సాగుజెసివున్నారని, దానికి కరిమండలంవంటి తెగుళ్ళు విపరీతంగా వ్యాపించివున్నవని, ఈ తెగుళ్ల నివారణకు జిల్లాలోవున్న స్ప్రేయర్లే చాలవని, అటువంటప్పుడు వున్నవాటినికూడా వేరొక జిల్లాకు తరలించడం ఘోరమని శ్రీ శ్రీనివాసులురెడ్డి వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డికి, శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డికి లిఖితములిచ్చారు. దీనికి తగిన ఫలితముండగలదనే ఆశిస్తాము.

శ్యామసుందరరెడ్డిగారి క్షేత్రం

వ్యవసాయం కొత్తకొత్తవారిని, ఇతర రంగాలలో నిమగ్నులైవున్నవారినిసైతం ఎంతగా ఆకర్షిస్తున్నదో తెలిసికొనుటకు, శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డిగారు మరొక ప్రత్యక్ష నిదర్శనం. శ్రీ శ్యామసుందరరెడ్డి మైకామైనరు, ఎక్సుపోర్టరు; ఇంతేగాక, ఇలాంటి వ్యాపార వ్యాపకాలు అనేకం వున్నవ్యక్తి. వ్యవసాయ కుటుంబీకుడైనా, ఇటీవలివరకు పొలానికిపోయి ఎరుగనివ్యక్తి. పోవలసిన అవసరంలేనంవన్నుడు. అటువంటి శ్యామసుందరరెడ్డి ఈనాడు ఒక అభ్యుదయ కర్షకుడు. ఎక్కువదిగుబడినిచ్చే పైర్లన్నీ సాగుజేసి, సారం తీస్తున్నారు. మంచి వర్షాలంలో వేసి, తెగుళ్ళతో రూపంకూడాలేకుండాపోయి, నష్టాలపాలైన ఐ. ఆర్-8 నుండి ఎకరాకు 2½ టన్ను పండించగలగడమే శ్యామసుందరరెడ్డి అనక్తికి, సమర్థతకు నిదర్శనం. వీరు ఐ. ఆర్. 8- దాదాపు 50 ఎకరాలు సాగుచేసినట్లున్నారు. అతనేని పైరునుండి ఆదాయం తీయగలిగారు శ్రీ శ్యామసుందరరెడ్డి. శ్యామసుందరరెడ్డి గతసంవత్సరం ఎక్కువ విస్తీర్ణంలో హైబ్రిడ్‌సజ్జలేశారు; విరగవండింది. ఇప్పుడు బాంగనీకారకం వేరుశనగ, హైబ్రిడ్‌జొన్న, సజ్జలూ సాగుచేసివున్నారు. బాగున్నాయంటున్నారు. శ్యామసుందరరెడ్డిగారి నోనివిశేషం సాంప్రదాయకమైన పాతపైర్లజోలికిపోరు; కొత్త పైర్లను శాస్త్రీయంగాచేసి విజయం సాధించడమే.

శ్యామసుందరరెడ్డిగారి క్షేత్రాన్ని మీకు త్వరలో సచిత్రకంగా పరిచయంచేస్తాము.

ఐ. ఆర్ 5. విత్తనాలు

ఐ. ఆర్. 8 కంటే అత్యధిక పంట నిచ్చేదిగా ఐ. ఆర్. 5 ప్రచారంలోకి వచ్చింది. ఇంకా వ్యాప్తి చెందలేదుగాని, పత్రికల ద్వారా తెలిసికొని రైతాంగం ఆ విత్తనాలకోసం తహతహ లాడుతున్నది. మొత్తానికి అధిక దిగుబడినిచ్చే పైర్లకోసం రైతాంగం పరుగులు తీస్తున్నది. రైతుల ఆసక్తిని గమనించే, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వీ. సుబ్బరాజుగారు ఐ. ఆర్-5 విత్తనాలు దొరికేచోటు వగైరా వివరాలతో ఒక ప్రకటన వంపారు.

ఈ ఐ. ఆర్. 5- 150, 160 రోజుల పైరట. ఈ విత్తనాలకు బాబూస్ సీడ్ ఫారమ్స్, పోతుకూరు పోస్టు, వయా- కొవ్వలి, పశ్చిమ గోదావరిజిల్లా (Babus Seed Farms, Pothukur P. O., Via- Kovvali, West godavari Dt.) వ్రాయవచ్చు. కిలో విత్తనాల ధర రూ 3-50, గోతాలు- పోస్టు ఖర్చులు ప్రత్యేకం. కావలసిన మొత్తంలో 25 శాతం ముందుగా వంపాలి. ఏప్రిల్ 15 తేదిలోగా వంపే అర్థార్థులకు 15 శాతం రిబేటు యివ్వబడుతుంది.

వ్యవసాయశాఖ ఇలాంటి సమాచారం అందజేయగలిగితే, రైతులకు అంతకంటే ఏమికావాలె?

మెట్టభూములలో కలుపు తీయడానికి మేలుసాధనం

మెట్ట భూములలోను, తోటభూములలోను సులభంగా కలుపుతీసి, మట్టిలో కలవడానికి తోడ్పడే మేలిరకం సాధనాన్ని కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాల వర్క్‌షాప్‌వారు తయారుచేశారు. ఈ సాధనంవాడితే కలుపుతీయడానికయ్యే ఖర్చు మిగులుతుంది.

ఈ సాధనాన్ని పొలంలో తోలినపుడు, దీనిముందు చక్రం నేలను దీల్చుతుంది; దీనిమధ్యవున్న పారలు కలుపు మొక్కలను వేళ్ళతో పెకలిస్తాయి; ఆ వెంటనే వెనకవున్న వదునైనకత్తిభాగం నేలను కదిలింది కలుపుమొక్కలు మట్టితో కలిసిపోయేటట్లుచేస్తుంది.

ఈ సాధనంధర 50 రూపాయలు.

అధిక దిగుబడినిచ్చే క్రొత్త టోమాటో రకం

సాధారణంగా ఏ టొమాటో రకమైనా హెక్టారుకు 30 నుండి 50 క్వింటాళ్ళదాక పండనిస్తుంది; కాని 'కో 1 కల్యాణ్‌పూర్' అన్న రకం 37 నుండి 60 క్వింటాళ్ళదాక పండనిస్తుంది. ఈ క్రొత్తరకపు పండు పెద్దదిగా, నున్నగా, గుండంగా వుంటాయి. ఇది గుత్తికి 6-8 బొప్పాయ పండుకాయి.

'కో-1 కల్యాణ్‌పూర్' టొమాటో మొక్క పొట్టిగా వుంటుంది; కొంత నేలమీద ప్రాకుతుంది. కనుక ఈమొక్కలకు ఊత లక్కరలేదు. పూర్తిగా పండిన తర్వాత కూడా ఈ పండ్లు మొక్కనుండి రాలి పడిపోవు. కనుక ఈ పండ్లను కాస్త ఆలస్యంగా కోసినా పరవాలేదు.

ఈ క్రొత్త టొమాటో రకం 135 రోజుల పైరు. ఇది 50 రోజులలో పూతకు వస్తుంది; 90 రోజులలో కోతకు సిద్ధమవుతుంది. 40 రోజులదాక పండ్లను కోయవచ్చును.

ఈ రకాన్ని జనవరి - ఏప్రిలు మధ్యగాని, జూన్ - జూలై నుండి సెప్టెంబర్- అక్టోబర్ మధ్యగాని, అక్టోబర్- నవంబర్ నుండి జనవరి - ఏప్రిలు మధ్యగాని పండించవచ్చును.

శివారెడ్డి పద్యాలు

అప్పయ్యగేటు

అప్పయ్యగేట్లో బస్సది
తప్పటడుగువేస్తె కొన్ని తలకాయలే
ముప్పుమటిల్లెను, వాయన
సెప్పతరముగాదు నాటిసీను

అయ్యో ఎన్నిబస్సు లాదార్నిలోలేదు?
ఎంతమంది తిరువతెళ్ళలేదు?
యింతవరకులేదు యిటువంటిమోరాలు
దారుణాలు యిట్టి మారణాలు!

ఎచటబుట్టినారొ ఎచ్చోటవెరిగారొ
దావుమాత్రమిచట సంభవించె
అతి విచిత్రమైంది ఆ పరాత్పరు దివ్య
లీల మనకు దెలియ లీలగాదు.

అల్లాడి మహదేవయ్య

అల్లాడి మహదేవయ్యహో-
కళ్ళుమూసినాడు టొను కళతప్పించే
జిల్లాశేపేరు గుండెగ
బిల్లుమంది నేమఅట్టె బిత్తరపోయినా.

అన్నపూర్ణతల్లి! కన్నీరునించేవు
దేనికమ్మ ఎంతబోరిశేని
దావుదవ్వబోదు సాగిపోవాల్సిందె
వుండనీదు యముడు మొండిఘటము!

అంజనేలు

కోవదారిగాదు, వ్యాపారదక్షుండు,
శక్తివరుడు, అమిత యుక్తిపరుడు
అప్పలాంజనేలు అనిగె న్వర్థోకమ్ము
యింతలోనె టొను కెంతోలోటు!

దేశాభిమాని

కోరాబత్తెన బిన్నయ
గారంతటివాడు నాకుగనువల్లా ఆ
పేరంటె నాకు యిష్టము
వారు నొర్రెరిస్తె మాకు వరకేనవ్వు!

పూనుకున్నావు దేశాభిమానిపేర
వ్యతికొక్కటి స్థాపింప పాఠకులకు
మంచి భోగట్ట, నీమేలు మంచిపోరు
చంద యీబోరు తెలుగోరి మందలేరు!

WANTED

* * *

A Dance - cum . English Teacher for a convent. Salary according to their qualification.

Contact:-

Correspondent,
VIDYA VIHAR,
Vidavalur P. O.
(Nellore Dist.).

మంచి అవకాశము! పుణ్యక్షేత్ర దర్శనము!!

కాశీ-బదరీనాథ్-కాశ్మీర్

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర 70 రోజులు
సీటు 1-కి రూ. 600/- లు.

10-4-68 తేదినుండి యాత్ర ప్రారంభం

పక్కని లోన నడుపాయములతో - అనుభవజ్ఞులైన మార్గదర్శకులతో - అన్నివసతుల సమకూర్పుతో

డాక్టరు & డాక్టరు

యాత్రా స్పెషల్ సర్వీసు నడచును.
సీట్లు పరిమితము - ముందుగా మీ సీటు రిజర్వుచేసుకోండి.

డాక్టరు & డాక్టరు

నార్తురాజుపాళెం (పోస్టు) - నెల్లూరుజిల్లా.

బ్రాంచి : సాయిబాబా సైకిల్‌వర్క్స్,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

వసిరికలు -
- కామెర్లు
తయారవనిలేదు
•
డాక్టరు సి. రాయయ్యంగారు
తయారయినవి—వస్తాయి

విజయనగరం
డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
O. S. No. 34 of 1954.

E. P. No. 328 of 1967.

కోట నత్యనారాయణ వగైరాలు
... —డిక్రీహోల్డర్సు.
యజ్ఞవరపు నన్యాసినాయుడు వగైరాలు
... — జెడ్డిమెంటు డెట్టర్సు.

పై నెంబరు డిక్రీపైకం వసూలు నిమిత్తము జె. డెట్టర్సు కాలూకు శాఖవట్టం తిల్లా, విజయనగరం సబ్ రి. యిలాకా, నదానందపురం గ్రామంలో వున్నటువంటి ఈ దిగువ 1, 2 లాట్లు వేలంపాటలు 22-4-1968 తేది పగలు 11 గంటల లగాయతు సాయం 5 గంటల వరకు ప్రైజోర్డు వారివలన యాలము వేయబడును. గాన వలయువారు వచ్చి పాడుకోగలందులకు ఇందుమూలముగ వ్యకటనచేయడమైనది

1-వ లాటు:-

1-వ వ్యతివాది యజ్ఞవరపు నన్యాసినాయుడు తాలూకు, 4, 5 జె. డెట్టర్సు యి. నూరినత్యం, యీ. తోటమ్మగార్ల స్వాధీనంలోవున్న పట్టా నె. 131 రు.

సర్వే నెం.	విస్తీర్ణము య. ట్లు.	హెక్టార్లు	శిస్తు
53/19	0—40	0.16	1-68
67/3	0—38	0.15	1-59
68/10	0—27	0.11	1-13
71/7	0—37	0.15	1-55
72/9	0—20	0.08	0-84
	1—52	0.65	

2-వ లాటు:-

3-వ జె. డి. రెడ్డి లక్ష్మడు స్వాధీనానుభవములో వున్న పట్టా నె. 93 రు.

సర్వే నెం.	విస్తీర్ణము య. ట్లు.	హెక్టార్లు	శిస్తు
66/2	1—18	0.47	4-94
68/8	0—14	0.06	0-59
71/10	0—68	0.27	2-85
72/8	0—24	0.10	0-07
72/10	0—16	0.06	0-67
	2—40	0.96	

1-వ లాటు య 1—62 శెంట్లు
డిక్రీహోల్డరుకిమ్మతు రూ. 648/- లు.
అమినా కిమ్మతు రూ. 1620/- లు.
2-వ లాటు య 2—40 శెంట్లు
డిక్రీహోల్డరుకిమ్మతు రూ. 960/- లు.
అమినా కిమ్మతు రూ. 2400/- లు.

—గరిమెళ్ళ జగ్గారావు,
డిక్రీహోల్డర్సు అడ్వకేటు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో
S. C. No. 219 of 1966.

E. P. No. 198 of 1967.

యర్రనాగు యీశ్వరమ్మ - నంద్యాల
—వాది-డిక్రీహోల్డరు.
గోపిశెట్టి నాగమ్మ - నంద్యాల
—వ్యతివాది-జె. డెట్టరు.

యీ నెంబరు వ్యతివాది కాం స్థిరాస్తిని ఈ నెంబరు డిక్రీకాక్రింద 8-4-1968 తేదిన పగలు 10 గంటలకు పబ్లికుగా ప్రైజోర్డువారి యెదుట యాలము వేయబడును. కొనవలదిన వవాలుదార్లు హాజరై వవాలు చేసికొనవలయును. యాలము అస్తి వివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవలయును.

—శెట్టి పీలుపతి-వాదిఅడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P).